ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం,  ఆగస్ట్ 22, 2014,

ఇరవై ఒకటవ సమావేశము,   సంపుటము–I, నంబరు–4,

జయనామ  సంవత్సరం, శ్రావణం 31.

**FRIDAY, THE 22nd DAY OF AUGUST, 2014,**

**TWENTY FIRST SESSION, VOLUME - I, NO.4,**

**31st SRAVAN, 1936 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**శుక్రవారం, ఆగస్ట్ 22, 2014.**

## అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

---

(1) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

(2) 2014-15 సంవత్సరానికి వ్యవసాయ, అనుబంధరంగాల ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

(3) 2014-15 బడ్జెట్‌పై మొదటిరోజు సాధారణ చర్చ

---

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**FRIDAY, THE 22nd DAY OF AUGUST, 2014**
(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

MR. CHAIRMAN: Agriculture Budget will be presented at 10.10 a.m. We will go with the first question now. The first question listed for today is postponed as the Minister has given a letter that he is in a meeting in Delhi. Second Question, Mr. Mohd. Jani, please put your question.

### బ్రాహ్మణుల సంక్షేమం

ప్రశ్న నెం. 7310 (32)
సర్వశ్రీ మహమ్మద్ జానీ, బి.చెంగల్ రాయుడు, రుద్రరాజు పద్మరాజు, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని బ్రాహ్మణుల సంక్షేమం కోసం రూ.500ల కోట్లతో ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలనుకుంటున్న విషయం వాస్తవమేనా ?
ఆ) విద్యా, ఉపాధి అంశాలలో వారికి ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలనుకుంటున్న విషయం వాస్తవమేనా ?
ఇ) అయితే, అనుసరిస్తున్న విధి విధానాలు ఏమిటి ?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత, చేనేత, ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర):

అ) అవునండీ, అయితే, కార్యచరణ ప్రణాళిక నిధుల కేటాయింపు పరిమాణం, అంశాలను ప్రభుత్వం ఇంకా ఖరారు చేయవలసి ఉంది. ఏమైనప్పటికీ, 2014-15 సంవత్సరానికి వెనుకబడిన తరగతుల బడ్జెట్‌లో బ్రాహ్మణుల సంక్షేమం కోసం మొదటి ఇతర సహాయక గ్రాంటుగా రూ. 25 కోట్ల మొత్తాన్ని సమకూర్చాలని ప్రభుత్వం ప్రతిపాదించడమైనది. సమాజంలో ఒకప్పుడు ఎంతో ఉన్నత స్థానంలో ఉన్న బ్రాహ్మణులు ప్రస్తుతం కటిక పేదరికంలో ఉన్నమాట వాస్తవమే. ఆర్థికంగా వెనుకబడిన ఈ కుటుంబాల అభ్యున్నతి కోసం పాటుపడాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. అందులో భాగంగానే మొట్టమొదటిసారిగా ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర బడ్జెట్‌లో రు.25 కోట్ల మొత్తాన్ని సమకూర్చాని ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది.
ఆ) లేదండీ. అట్టి నిర్ణయాన్ని దేనిని ప్రభుత్వం తీసుకోలేదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మహమ్మద్ జాని (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, బ్రాహ్మణుల సంక్షేమానికి రు.500 కోట్లు కేటాయిస్తామని తిరుపతిలోనూ, రాజమండ్రిలోనూ ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేశారు. ఇప్పుడేమో రు.25 కోట్లు అంటున్నారు. దీనిని ఇంకా పెంచే అవకాశముందా మంత్రిగారు తెలపాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ కొల్లు రవీంద్ర ః అధ్యక్షా, ఎన్నికల మేనిఫెస్టోలో ముఖ్యమంత్రిగారు ప్రకటించిన విధంగానే అన్ని కార్యక్రమాలుకూడా అమలుచేస్తాము. అందులో భాగంగానే రైతులకు, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీలను కానీ చేయడం జరుగుతోంది.

శ్రీ మహమ్మద్ జానీ ః అదికాదు. ప్రశ్న బ్రాహ్మణుల కోసమే ఇచ్చాను ముందు ఇది చెప్పు.

(అంతరాయం)

శ్రీ కొల్లు రవీంద్ర ః మేనిఫెస్టోలో ఇచ్చినవన్నీ చేస్తాము.

(అంతరాయం)

శ్రీమతి పి.శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, భాష సరిగా మాట్లాడాలి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః జానీగారూ, శాతంగా ఉండండి.

శ్రీ మహమ్మద్ జానీ ః రైతురుణాల మాఫీ అంటున్నారు. వాటిగురించి మాకు తెలుసు.

(అంతరాయం)

శ్రీ కింజారపు అచ్చెన్నాయుడు ః జానీగారు చాలా సీనియర్ రాజకీయవేత్త. వారు గౌరవప్రదంగా మాట్లాడాలి.

శ్రీ మహమ్మద్ జానీ ః నేను అగౌరవంగా మాట్లాడుతున్నానా? ప్రశ్న వేశాము సమాధానమివ్వమన్నాము. గౌరవం మాకూ తెలుసు. ముప్పై సంవత్సరాల నుంచి ఈ సభలో ఉన్నాను.

శ్రీ కింజారపు అచ్చెన్నాయుడు ః ముప్పై సంవత్సరాల నుంచి ఉన్నారు కాబట్టే నేనూ ప్రస్తావిస్తున్నాను. కొత్త సభ్యులు మాట్లాడితే నేను లేచి అడగాల్సిన అవసరంలేదు. మీరు ప్రశ్న అడిగారు మా మంత్రిగారు సమాధానం చెప్తున్నారు. మీరు తృప్తిచెందకపోతే మళ్ళీలేచి అడగండి. మంత్రిగారు సమాధానం చెప్తున్నప్పుడు మధ్యలో లేచి అడగడమనేది సంస్కారం కాదు.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ జానీ : సంస్కారం కాదా? సంస్కారం గురించి చెప్తే నేర్చుకుంటాము.

(అంతరాయం)

శ్రీ ఎం.వి.యస్ శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం): (అధికారపక్ష సభ్యులను ఉద్దేశించి) శ్రీరామ అన్నా బూతే అయితే ఎలా? ఇంకేమీ మాట్లాడకూడదన్నమాట. దీనిని తొలగించాలి. అయ్యా అంటే అది కూడా తప్పేనా? అయ్యా అని అనకూడదన్నమాట.

(అంతరాయం)

శ్రీమతి పి.శమంతకమణి : చెప్పు చెప్పు అని కాదు, చెప్పండి అనాలి.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ జానీ : అయ్యా అని అనడం తప్పా?

MR CHAIRMAN: Jani garu, please put your supplementary. (Addressing Smt. Pamidi Samantakamani), Don't comment every time. I am here.

శ్రీ బి.చంగల్‌రాయుడు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, అక్టోబర్ 2, 2012న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు ప్రారంభించిన పాదయాత్ర దాదాపు 3000 కిలోమీటర్లు, 30 చోట్ల కొనసాగింది. వెళ్ళిన ప్రతిచోటా “ఒకప్పుడు అగ్రహారాలు కలిగి ఉండి ఈ రోజు కటిక దారిద్ర్యం అనుభవిస్తున్న బ్రాహ్మణుల అభివృద్ధి కొరకు మిగిలిన వెనుకబడిన తరగతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రు.500 కోట్లను కేటాయిస్తామని” చెప్పిన పేపర్‌కటింగ్స్ నాదగ్గరున్నాయి. మీకు పంపిస్తాను. దయ ఉంచి మీరు ఏమి చెప్తున్నారో దానిని నెరవేర్చి మీ మాటని నిలబెట్టుకోమని కోరుతున్నాను. ఎందుకంటే, నేను ఇటీవల ద్రాక్షారామం వెళ్ళినప్పుడు కారు దిగగానే దాదాపు 500 మంది వరకూ బ్రాహ్మణులు పరిగెట్టుకుంటూ వచ్చారు. దానినిబట్టి పరిస్థితిని అర్థం చేసుకోండి. వారు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు కాబట్టి వారిని అభివృద్ధిపరచడానికి చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మన రాష్ట్రంలో బ్రాహ్మణులయొక్క పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్న విషయం మనందరికీ తెలిసినదే. ఒకనాడు ఆర్థికంగా కానీ, మేథో సంపత్తిలోకానీ మన సంస్కృతీ సాంప్రదాయాలు పరిఢవిల్లేవిధంగా వారు చేసినటువంటి కృషి అత్యంత ప్రశంసనీయమైనది. ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. కానీ ప్రస్తుత సమకాలీన పరిస్థితుల్లో చూసినట్లయితే బ్రాహ్మణులయొక్క ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఇలాంటి పరిస్థితులలో తిరుపతిలోనూ,

రాజమండ్రిలోనూ చంద్రబాబునాయుడుగారు రు.500 కోట్లు కేటాయిస్తామని చక్కటి స్టేట్‌మెంట్ చేశారు.  అయితే ప్రస్తుతం బడ్జెట్ కేటాయింపుల్లో చూస్తే రు.25 కోట్లు ప్రత్యేకమైన బ్రాహ్మణ నిధి కేటాయించారు.  కానీ బ్రాహ్మణుల సంక్షేమానికి, ఆర్థిక పరిపుష్టికి రు.500 కోట్లు చేస్తామని చెప్పి చాలా స్వల్పంగా చేశారు. దానిని పెంచాల్సినటువంటి అవసరముందని మరొకసారి గుర్తుచేస్తున్నాము.  ఒకనాడు అగ్రహారాలతో, వేదఘోషతో సర్వతోముఖాభివృద్ధికి వారు చేసేటటువంటి కృషి కూడా  ఈ సందర్భంగా నేను ప్రస్తావించాల్సిన అవసరముంది. అటువంటివారియొక్క సంక్షేమానికి కచ్చితంగా మరింత నిధులు కేటాయించాల్సిందిగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : డిబేట్‌లాగా అయిపోతే ఎలా? సప్లిమెంటరీ పెట్టాలి కదా?

శ్రీ సి.రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం): టెలిగ్రాఫిక్ లాగా చెప్పలేము కదా?

మిస్టర్ ఛైర్మన్ :  మీరు సీనియర్ మెంబర్ కదా? You are a senior Member coming from Rajya Sabha.

SRI C.RAMACHANDRAIAH: Sir, when a Member is posing a supplementary, it has to be supported by certain facts.

MR CHAIRMAN:  Everybody knows the economic backwardness of that community.  That is why question was admitted.  Let them put the supplementary questions straightaway.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు (శాసనసభ నియోజకవర్గం): బ్రాహ్మణులలో  ఆర్థికంగా దిగువస్థాయిలో ఉన్న వారిని నిర్ధారించడం కోసం ఏదైనా సర్వే చేపట్టి వాస్తవాలను వెలికితీయడానికి ప్రభుత్వమేదైనా ఆలోచిస్తున్నదా? అలాగే ఈ రు.25 కోట్ల కేటాయింపు చూస్తే, ఏదో చెయ్యలేదని అనుకుంటారని చేసినట్లుగా ఉన్నది.  దానినేమైనా జనాభా సంఖ్యకు తగినట్లుగా, సర్వే ఫలితాల ఆధారంగా  దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారి సంఖ్యతో అనుసంధానం చేసే పద్ధతిలో పెంచడానికేమైనా  ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

10.10 am

## 2014-15 సంవత్సరానికి వ్యవసాయ, అనుబంధరంగాల ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

MR.CHAIRMAN: Now it is 10.10 a.m. Copy of the Agriculture Budget Speech was circulated to me just now. Copy of it has to be circulated to the Speaker and Chairman at least one hour before the presentation. It is a practice also. Now, with the consent of the House, I ask the Minister for Irrigation to present the Budget of Agriculture and allied Sectors for 2014-2015.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః సార్, బడ్జెట్ ప్రజెంటేషన్ తరువాత క్వశ్చన్ అవర్ కంటిన్యూ అవుతుందా?

MR.CHAIRMAN: Yes, it will continue.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః గౌరవనీయులైన అధ్యక్షా మరియు సభ్యులారా...

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావుః మినిస్టర్ గారూ.. బడ్జెట్ పుస్తకాలు సర్క్యులేట్ కానివ్వండి..

మిస్టర్ ఛైర్మన్ ః కాపీలు నాక్కూడా ఇప్పుడే అందాయి.

శ్రీ సి.రామచంద్రయ్యః ఛైర్మన్ సార్, లాస్ట్ ఇయర్ ఇటువంటిదే ప్రజెంట్ చేశారు. అప్పుడు ఇదొక బడ్జెట్టా, డిమాండా, లేకుంటే ఒక ప్లాన్ ఆఫ్ యాక్షనా, లేకుంటే పాలసీ మ్యాటరా, దానికి తగిన పర్మిషన్స్ తీసుకున్నారా, లేదా అన్న విషయంలో స్పష్టత లేదు. ఇప్పుడు ఇక్కడేమో బడ్జెట్ అని మెన్షన్ చేశారు. లాస్ట్ టైం బడ్జెట్ అని చెప్పకుండా, పాలసీ మ్యాటర్ అని అన్నా కూడా అక్కడక్కడా 'బడ్జెట్' అనే పదం వాడినందుకు అబ్జెక్షన్స్ వచ్చాయి. అలాంటిది ఇక్కడ 'బడ్జెట్ ఉపన్యాసము' అని ముద్రించారు. It is part of the Original Budget. It is not a different Budget. Am I correct? ఒరిజినల్ అలొకేషన్ ఎంత అనేది మెయిన్ బడ్జెట్లో ఉంది.

మిస్టర్ ఛైర్మన్ః రామచంద్రయ్య గారూ.. That is why, I have obtained the consent of the House.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః గౌరవనీయులైన అధ్యక్షా మరియు సభ్యులారా తమ అనుమతితో....

శ్రీ సి. రామచంద్రయ్యః మినిస్టర్ గారూ.. నేను వేరే అబ్జెక్షన్స్ ఏమీ చెప్పడం లేదు. Let it be clarified. లాస్ట్ ఇయర్ ఇట్లా జరిగింది, ఇప్పుడు కూడా ఇట్లాగే జరుగుతోంది.....

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి గత సంవత్సరం పాలసీ మ్యాటర్గానే చదివారు తప్ప, బడ్జెట్ క్రింద ప్రతిపాదించలేదు. ప్రత్యేకంగా, మొట్టమొదటి సారి సభ అనుమతితో బడ్జెట్ ప్రతిపాదిస్తున్నాము. గౌరవనీయులైన అధ్యక్షా మరియు సభ్యులారా...

SRI. C. RAMACHANDRAIAH: Sir, I am not obstructing your speech. You can read out and you can take your own time. కౌన్సిల్‌కు చాలా సమయముంది. Sir, if it is considered as a Budget, it has to be governed by the Constitutional Provisions and it has to be approved by the Estimates Committee. Has it been approved? Second thing is, rules have to be changed. As far as my knowledge goes, Rules have not been changed.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, దీనికి సంబంధించి క్యాబినెట్లోనూ, అలాగే గవర్నర్ గారి ఆమోదం కూడా లభించింది. తప్పకుండా డిమాండ్స్ మీద జరిగే డిస్కషన్లో మీరడిగిన వాటన్నింటికీ సమాధానం చెబుతాము.

శ్రీ సి. రామచంద్రయ్యః గవర్నర్ కూడా అప్రూవ్ చేసి ఉండొచ్చండీ. లాస్ట్ ఇయర్ కూడా గవర్నర్ అప్రూవ్ చేశారు. నేను దాని గురించి క్వశ్చన్ చేయడం లేదు. కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్స్‌ని గానీ, మనం ఎస్టాబ్లిష్ చేసుకున్న రూల్స్‌ని గానీ పాటించడం లేదు. Sir, why the Rules have been framed? To govern ourselves on how to conduct the House.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, వ్యవసాయదారుల కోసం ప్రత్యేకంగా అన్ని అనుబంధ శాఖలను కలిపి ఒక ప్రత్యేకమైన బడ్జెట్‌ని ప్రతిపాదిస్తున్నాము. ఇది క్యాబినెట్లో అమోదం పొందింది. గవర్నర్ గారి ఆమోదం కూడా పొందింది. కాబట్టి, గౌరవ సభ్యుల ప్రశ్నలన్నింటికీ కూడా సమాధానం చెబుతాము.

SRI. C. RAMACHANDRAIAH: Sir, your Cabinet cannot control/dominate the House. Don't think that Cabinet has got such power. It will be regulated by the Opposition Members. వాళ్లు చేస్తారు. అపోజిషన్ మెంబర్ల అనుమతి లేదు. కమిటీ మీటింగ్ పెట్టి నిర్ణయం తీసుకున్నది కూడా కాదు. దీన్ని ఎస్టిమేట్స్ కమిటీ అప్రూవ్ చేయలేదు. రూల్స్‌లో ప్రొవిజన్ లేదు.

MR.CHAIRMAN: That is why, I have taken the consent of the House.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్ ప్రకారంగా ప్రభుత్వాలు బడ్జెట్‌ని ప్రవేశపెడతాయి. అయితే, వ్యవసాయ బడ్జెట్‌ని రూల్స్‌ని అమెండ్ చేయకుండా, రూల్స్‌ని ఫాలో కాకుండా సభలో ఏవిధంగా ప్రవేశపెడతారు అధ్యక్షా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (శాసనసభ నియోజకవర్గం)ః కేంద్రంలో రైల్వే బడ్జెట్‌ని ప్రత్యేకంగా ప్రవేశపెడతారు.

SRI.C.RAMACHANDRAIAH: Railway Budget is entirely different. There is a provision for that.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః సార్, ఇక్కడ కూడా క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నారు. గవర్నర్ గారి అనుమతి తీసుకున్నాక కూడా ఇంకేం కావాలి?

SRI.M.V.S.SARMA: Sir, before you permit పొసీజర్ ఏమిటనేది మాకు తెలియాలి.

శ్రీ సి.రామచంద్రయ్యః సార్, మీరు ఒక రూలింగ్ ఇవ్వండి. It need not be approved by the Estimates Committee, Rules need not be changed, I have got the power to allow them to present అని మీరు రూలింగ్ ఇవ్వండి సార్.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః తప్పేముందండీ నాకర్థం కాదు. వ్యవసాయ బడ్జెట్ అంటే మంచిదే కదా?

శ్రీ సి.రామచంద్రయ్యః అమ్మా, ఛైర్మన్ గారిని అడుగుతున్నాను. Let there be a ruling from the Chair.

(అంతరాయం)

MR.CHAIRMAN: Ramachandraiah garu… they want to present the next Agriculture Budget following the due procedure. ప్రొసీజర్స్, రూల్స్ ఏమన్నా ఉంటే మార్పు చేసుకుందాము. I have taken consent of the House for presenting the Agriculture Budget. Next year, we will go by the Rules and if necessary, we will amend the Rules.

SRI C.RAMACHANDRAIAH: Can the rules be changed retrospectively?

MR. CHAIRMAN: That is why, I have taken the consent.

శ్రీ సి.రామచంద్రయ్యః సార్, లాస్ట్ ఇయర్‌కు, ఇప్పటికి డిఫరెన్స్ చెబుతున్నాను. I was physically present on that day. It was presented as a Policy Statement.

SRI DEVINENI UMA MAHESWARA RAO: Yes Sir. It was presented as a Policy Statement on that day.

శ్రీ సి.రామచంద్రయ్యః సార్, ఆ రోజున 'పాలసీ స్టేట్‌మెంట్ ' అని చెప్పి, మధ్యలో అక్కడక్కడా 'బడ్జెట్ ' అన్న పదాలు వాడిన దానికే గొడవయ్యింది. Now, they are claiming it as a Budget. How can there be a second Budget. There should be only one Budget, which can be presented which is the reflection of the receipts and payments of the Government.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, తప్పకుండా గౌరవ సభ్యుల సూచనలన్నీ పరిగణనలోకి తీసుకుంటాము. గౌరవనీయులైన అధ్యక్షా మరియు సభ్యులారా...

శ్రీ సి.రామచంద్రయ్యః సార్, ఇదే పద్ధతుల్లో సభ నడిస్తే, there is going to be a Legislative Anarchy. ఈ పద్ధతుల్లో సభ నడిస్తే, మేం కూడా ఏదంటే అది తీసుకొస్తాము, మాక్కూడా పర్మిషన్ ఇవ్వండని అంటాము. It is going to be a very very bad precedent. సభలో రూల్స్ వయలేట్ చేసే వాతావరణమున్నప్పుడు, మీరు దానిపైన రూలింగ్ ఇవ్వకుండా..

మిస్టర్ ఛైర్మన్ః రూల్స్ కాదండీ. They have been telling that they would bring out a separate budget for Agriculture and Allied Sectors. Before presentation of the Budget, I have placed the matter before the House for consent because agriculture is important Ministry/Department. It is a Separate Budget on Agriculture అనంటే, ఇదొక కొత్త పాలసీ కదా బాగుంది అని భావించాము. Agriculture is an important Ministry and Department also. కాబట్టి, ఇది అవసరమని అనుకున్నాము.

SRI C.RAMACHANDRAIAH: Let there be a focus Sir. ఫోకస్ చేయమనండి. అగ్రికల్చర్ మీద వాళ్లకి మంచి రియలైజేషన్ వచ్చింది. మంచి ఫోకస్ ఇస్తున్నారు. చాలా వెల్కం ఫీచర్ ఇది. నేను కూడా కాదనడం లేదు. But, how can they present it as a Budget? Is it a separate Demand? Demand is already there in the Original Budget!

SRI BOJJALA GOPALAKRISHNA REDDY: Ramachandraiah garu…This is not against the Original Budget.

శ్రీ సి.రామచంద్రయ్య: గోపాలకృష్ణారెడ్డి గారిని అఫీషియల్‌గా చెప్పమనండి సార్.. Let him go on record.

ఉ.10.20-10.50

MR. CHAIRMAN: Sri Devineni Uma Maheswar Rao, Minister for Irrigation will present the Agriculture and allied Sectors Budget for the year 2014-2015.

(ఈ సందర్భంలో వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు తరఫున సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి మరియు జల వనరుల నిర్వహణ శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు 16 పేజీల వ్యవసాయ బడ్జెట్ ఉపన్యాసాన్ని సభలో చదివారు.)

**(పేజీ నెం.3, పేరా నెం.1 వద్ద)**

శ్రీ సి. రామచంద్రయ్య - అధ్యక్షా, రూ.5000 కోట్ల రూపాయలు పంట రుణమాఫీకి ప్రతిపాదిస్తే ఏ విధంగా సరిపోతుంది. రూ.1.01లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తానని వాగ్దానం చేసి రూ.5,000 కోట్లు ప్రొవిజన్ పెడితే ఏ విధంగా purpose serve అవుతుంది. ఇది రైతులను మోసం చేయడం కాక ఇంకా ఏమైనా ఉందా? ఏమిటి ఇంత అన్యాయం. మాది రైతు ప్రభుత్వం. రైతులంటే ప్రేమ కారిపోతుందంటారు వాళ్లు. ఇది ఎంత వరకు సమంజసం? రూ.5000ల కోట్లు అంటే వాళ్ల అంతరాత్మ permit చేస్తుందా? Honest గా చెప్పమనండి. దీనితో రైతుల రుణ మాఫీ కాదు కాని చంద్రబాబునాయుడు గారిని మాఫీ చేయాల్సిందే.

11.10am

( ఈ సందర్భంలో సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, డా. ఎమ్. గేయానంద్, శ్రీ కె.యస్. లక్ష్మణరావు తదితరులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి కౌలు రైతులు, కరవు రైతుల గురించి వ్యవసాయ బడ్జెట్‌లో ఒక్క మాట కూడా చెప్పలేదని అనసాగారు.)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, డెల్టా , మెట్ట ప్రాంత రైతులను పెద్ద ఎత్తున ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది తప్పకుండా గౌరవసభ్యుల సలహాలు, సూచనలు తెలుసుకుని కౌలు రైతులు, మెట్టప్రాంత రైతుల అభివృద్ధికోసం ఈ ప్రభుత్వం తప్పకుండా తగు సహాయచర్యలు చేపడుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, నేనేమీ క్లారిఫికేషన్ అడగడంలేదు. ఒక చిన్న విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. దయచేసి అనుమతించండి. పేజీ.నెం. 3, పేరా నెం. 4లో

"2013–14 సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 116.64 లక్షల మెట్రిక్ టన్నులు. 2014–15 సంవత్సరంలో 127.04 మెట్రిక్ టన్నులు లక్ష్యంగా పెట్టుకున్నామని" తెలిపారు. 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఒకకోటి ముప్పైఏడు లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినతరువాత అంటే –2008వ సంవత్సరంలో రెండుకోట్ల ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగింది. కానీ, ఇక్కడ ఈ ప్రభుత్వం లక్ష్యం పెట్టుకోవడమే 116.64లక్షల మెట్రిక్ టన్నులు అని పెట్టుకోవడం జరిగింది. ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : అది ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు పెట్టిన బడ్జెట్. ఇది 13 జిల్లాలకు సంబంధించినది.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : ఛైర్మన్ సార్, బడ్జెట్ ప్రసంగంపై చర్చించే సమయంలో గౌరవ సభ్యులు తప్పనిసరిగా మాట్లాడతారు కానీ, ఈ సందర్భంలో నేను ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకురాదల్చుకున్నాను. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎన్నో సంవత్సరాలుగా ప్రసిద్ధిగాంచింది. రాష్ట్ర విభజన సమయంలో మా ప్రాంతంలో ఉన్నది కాబట్టి ఆ విశ్వవిద్యాలయాన్ని మేమే పెట్టుకుంటామని తెలంగాణా నాయకులు అనడం మీకందరికీ తెలుసు. నేను మనవి చేసేదేమంటే – రాష్ట్ర విభజన చట్టం 10వ షెడ్యూల్‌లో గానీ, 9వ షెడ్యూల్‌లోగానీ, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గానీ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం గురించి గానీ ఏ మాత్రం ప్రస్తావన తీసుకురాలేదు. అయినప్పటికీ, వాళ్ల ఇష్టం వచ్చినట్లు చేయడం జరిగింది. ఈ విషయాన్ని గవర్నరు దృష్టికి తీసుకువెళ్లాము. తమ దృష్టికి ఎందుకు తీసుకువస్తున్నానంటే – అచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సైంటిఫిక్ రీసెర్చ్ సెంటర్లు, పలు అనుబంధ సంస్థలున్నాయి కాబట్టి, వీటిని విభజించేటప్పుడు పద్ధతి ప్రకారం జరగాలి. అంతేగానీ, మా ప్రాంతంలో ఉన్నది కాబట్టి అన్నీ మావే అనే పద్ధతి కొనసాగకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను.

11.10 AM

ఈ అంశం డిబేట్‌కు వచ్చినపుడు సభ్యులు కూడా ప్రస్తావిస్తే బాగుంటుందని నేను తమరి ద్వారా మనవిచేస్తున్నాను. వ్యవసాయ బడ్జెట్‌ను ప్రత్యేకంగా ఎందుకు పెట్టవలసి వచ్చిందని ప్రతిపక్షనాయకులు అడగడం జరిగింది. బి.ఏ.సి. సమావేశంలో ఎప్పుడూ బడ్జెట్‌లో ఉన్న విషయాలన్నీ ప్రస్తావించడం జరగదు. కానీ, వ్యవసాయ బడ్జెట్‌ను ప్రత్యేకంగా సభలో ప్రవేశపెట్టడం గురించి ఆనాడు బి.ఏ.సి. సమావేశంలో ప్రస్తావించకపోవడం మా పొరపాటు. కానీ, భవిష్యత్తులో ఇటువంటి ప్రత్యేకమైన అంశాలు వచ్చినపుడు కాన్ఫిడెన్షియల్ అయినప్పటికీ తప్పకుండా బి.ఏ.సి. సమావేశంలో వారి దృష్టికి తీసుకువస్తామని నేను తమరిద్వారా మనవిచేస్తున్నాను.

SRI C. RAMACHANDRAIAH: I will never question the propriety of the Government in making the procedures and permissions. Is it Budget or policy statement? ఇది బడ్జెటా లేక పాలసీ స్టేట్‌మెంటా అంటే బడ్జెట్ అని చెప్పారు. దాంట్లో అనుమానం లేదు. బడ్జెట్ అని అన్నప్పుడు, Estimates Committee's permission is mandatory. The Government has got full powers to frame rules. ఏ రూల్స్ ప్రకారం దీనిని ప్రజెంట్ చేస్తున్నారని నేను అడిగాను కానీ, అథారిటీని నేను ఎప్పుడూ క్వశ్చన్ చేయడం లేదు. గతంలో

పాలసీ స్టేట్‌మెంట్ అని చదివారు. కానీ, ఎక్కడో బడ్జెట్ అనే పదం వాడినదానికి అప్పుడు వారు దానిని పెద్ద ఇష్యూ చేశారు. కానీ, ఇప్పుడు టైటిలే బడ్జెట్ అని పెట్టారు. కాబట్టి వారికి పర్మిషన్ ఉందా అని నేను అడుగుతున్నాను.

సర్, ఇది చాలా ముఖ్యమైన అంశం. I request the entire august House to pass a resolution and send it to the Government. ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం విషయంలో వారు చాలా arrogant గా దానిని తీసుకునే పరిస్థితి ఉంది. దాని అనుబంధ విభాగాలు ఆంధ్ర ప్రాంతంలో ఉన్నాయి. అవి ఏ విధంగా function చేయాలో అర్థం కాకుండా ఉంది. వారికి జీతాలు ఎవరు చెల్లిస్తారో కూడా అర్థం కాకుండా ఉంది. కాబట్టి, ఈ అంశంపై చర్చ వచ్చినపుడు దీనిని చాలా సీరియస్‌గా డిస్కస్ చేయాలి.

మిస్టర్ ఛైర్మన్ : రామచంద్రయ్యగారూ, ఇటువంటి అంశాలపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని మాట్లాడుకుని ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటారని మనకు తెలిసిన సమాచారం బట్టి తెలుస్తోంది. The matter is not at all going smoothly and it requires some clarification.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయంలో బోర్డులు మార్చేశారు, రంగులు కూడా మార్చేశారు. అక్కడున్న ఆంధ్రప్రాంత ఉద్యోగులపై కూడా వెళ్లిపోమని ఒత్తిడి తెస్తున్నారు. సాక్షాత్తు, తెలంగాణ ముఖ్యమంత్రిగారు వెళ్లి ఆ విశ్వవిద్యాలయంలో కార్యక్రమంలో పాల్గొంటున్నారు. షెడ్యుల్‌లో ప్రకటించని అనేక పథకాలు కూడా ఉన్నాయి. స్వామి రామానందతీర్థ శిక్షణ సంస్థ పోచంపల్లిలో ఉంది. 47 బ్రాంచీలు తెలంగాణలో ఉంటే, 11 ప్రాంతాలు ఆంధ్ర ప్రాంతంలో ఉన్నాయి. ఆ 11 బ్రాంచీల పరిస్థితి ఏమితో తెలియని పరిస్థితి ఉంది. వీటన్నింటిపై దయచేసి ఈ సభ యొక్క అభిప్రాయాన్ని తీసుకుని ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి తెలియపరిచి అక్కడున్న ఉద్యోగులు, ఆస్తులు, మొదలైనవాటిపై సమగ్రమైన ఆలోచనతో ప్రభుత్వం ముందుకు రావాలని నేను తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్): అధ్యక్షా, ఒక ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను ఈ సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌ను ఈ సభలో ప్రవేశపెట్టిన సమయంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన అంశం, ఎస్.సి. మరియు ఎస్.టి.ల కోసం ఒక ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని నేను కోరడం జరిగింది. గతంలో దానిని ఒక చట్టంగా తీసుకువస్తున్నాము, దానిపై సభలో మాట్లాడవచ్చని కూడా మీరు సభలో చెప్పడం జరిగింది. వ్యవసాయదారులకు ఈ రాష్ట్రంలో ఒక ప్రత్యేక బడ్జెట్‌ను తీసుకురావడం ఆనందదాయకం. At the same time, దాడిత, పీడిత వర్గాలుగా ఉన్నటువంటి పేదవర్గాలకోసం ఒక ప్రత్యేక బడ్జెట్‌ను తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ విటపు సుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు): అధ్యక్షా, వ్యవసాయరంగానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. దీనిని మేము ఆహ్వానిస్తున్నాము. కానీ, ప్రతి రంగానికి సంబంధించి ఇదే విధంగా ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని మనం కోరవచ్చు కానీ, ఇది అయ్యేది కాదు. అందువల్ల, ముఖ్యమైన రంగాలకు సంబంధించి అయినా సరే పాలసీ పత్రాలను బడ్జెట్‌కు అనుబంధంగా ప్రభుత్వం విడుదల

చేసినట్లయితే చర్చించడానికి లేదా ప్రభుత్వ ధోరణిని అర్థం చేసుకోవడానికి అవకాశముంటుంది. ఆ రకంగా కోర్ సెక్టార్‌కు సంబంధించి ప్రభుత్వం అటువంటి విధాన పత్రాలను విడుదల చేస్తే బాగుంటుందని మా అభిప్రాయం. అవేదో మిషన్ పత్రాలను, శ్వేత పత్రాలను విడుదల చేస్తున్నారు. అది సరికాదు. సభలో ప్రవేశపెట్టే విధంగా పాలసీ పత్రాలను విడుదల చేయాలని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, రుణమాఫీ గురించి చాలా పబ్లిసిటీ జరిగింది. ఈరోజుకు కూడా రైతులు చాలా కన్ఫ్యూజన్‌లో ఉన్నారు. బ్యాంకర్లకు ఏమి ఆదేశాలు వచ్చాయి. రైతులకు నోటీసులు వస్తున్నాయి. కొన్ని బ్రాంచీలలో బోర్డులు కూడా పెట్టారు. బ్యాంకర్ల కమిటీ రూ. 87 వేల కోట్లు రైతులకు సంబంధించిన రుణాలు, రూ. 14 వేల కోట్లు డ్వాక్రా సంఘాలకు సంబంధించిన రుణాలను quantify చేసింది. ఈ విషయంలో ప్రభుత్వం ఎంతవరకూ allow చేస్తుంది, ఏ విధంగా చేస్తుందనేది ఇంతవరకూ తెలియదు. మంత్రిగారు ఎంతబాగా చెప్పారంటే, “ఎద్దు మీద వాడు ఈశ్వరుడు ఎప్పుడోగానీ, ఎద్దు వెనుక వాడు.....” ఎద్దు కాదు, శవాల వెనుక వస్తుంది ఈ ప్రభుత్వం. మేము చాలా బాధతో దీనిని చెబుతున్నాము. ఇప్పటికే ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. గ్రౌండ్ లెవల్‌లో ఒక నయాపైసా అయినా రైతులకు రుణమాఫీ అయిందా? Are you confident to implement the scheme? మంత్రులకే స్పష్టత లేదు. వారే కన్ఫ్యూజన్‌లో ఉన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి చాలా చెడ్డపేరు వస్తుంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, చెప్పిన మాట ప్రకారం రూ. 5 వేల కోట్లు రుణమాఫీకి కేటాయించాం. 13 జిల్లాలలో ఉన్న జిల్లా యంత్రాంగంతో గత ప్రభుత్వం నోటిఫై చేయించకపోవడం వల్ల రుణాలను రిజర్వు బ్యాంకు రీషెడ్యూలుమెంట్ చేయడానికి కూడా కొన్ని ఇబ్బందులు వచ్చాయి. కరవుపీడిత ప్రాంతమైన రాయలసీమకు రీషెడ్యూలుమెంట్ రాలేదంటే గత ప్రభుత్వం చేసిన నిర్వాకాలు ఏమిటో తెలుస్తున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పాదయాత్ర చేసిన సందర్భంలో ఏవైతే చెప్పారో ఆవిధంగా రైతులకు, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీని తప్పకుండా చేయడం జరుగుతుంది.

SRI C. RAMACHANDRAIAH: Sir, this is most indefensible argument. కరవుపీడిత ప్రాంతాలను ఏ విధంగా డిక్లేర్ చేస్తారు, దానికి కొన్ని ఎస్టాబ్లిష్డ్ గైడ్‌లైన్లు ఉన్నాయి. ఇది చాలా అన్యాయం. రిజర్వ్ బ్యాంకు గైడ్‌లైన్లు ఈనాడు పెట్టలేదు, కాంగ్రెస్ ప్రభుత్వం కోసం పెట్టలేదు. ఆ గైడ్‌లైన్లు ఏనాడో పెట్టారు. రాష్ట్రంలో ఇంతకన్నా ప్రాధాన్యత కలిగిన అంశం ఏముంది?

ఉ.11.20

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, దేశ చరిత్రలో మొట్టమొదటి సారిగా ఒక రాష్ట్రం విభజన దృష్ట్యా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, అన్న మాట ప్రకారం రూ.5000 కోట్లు రైతుల రుణ మాఫీ కొరకు ఏర్పాటు చేశాం. 13 జిల్లాల్లో, కరువు మండలాల విషయమై జిల్లా యంత్రాంగంతో నోటిఫై చేయించకపోవడం వల్ల రిజర్వు బాంకులో రీషెడ్యూలు సౌకర్యంలో కూడా ఇబ్బందులొచ్చాయి. అది తెయనట్లుగా, ఆ విషయాన్ని రిజర్వు బ్యాంకు కూడా తెలియపరిచారు. దాని వల్ల కరువు పీడిత ప్రాంతాలైన రాయలసీమ జిల్లాల్లో కూడా రీషెడ్యూల్‌కు అవకాశం రాలేదు. ఇందుకు కారణం గత ప్రభుత్వం చర్యలే. చంద్రబాబునాయుడు గారు హామీ ఇచ్చినట్లుగా ఎన్ని

ఇబ్బందులు వచ్చినా రైతులకు రుణ మాఫీ పథకం క్రింద రుణ మాఫీ చేస్తాం, అదే విధంగా డ్వాక్రా మహిళలకు కూడా రుణ మాఫీ చేస్తాం.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, ఇది చాలా అన్యాయమైన ఆరోపణ. కరువు ప్రాంతాలను ఎలా డిక్లేర్ చేస్తారు సార్? దానికి కొన్ని ఎస్టాబ్లిష్డ్ గైడ్‌లైన్స్ ఉన్నాయి. రిజర్వు బాంకు గైడ్‌లైన్స్ ఈ రోజు పెట్టినవి నావు, అవి ఇదివరకెప్పుడో పెట్టినవి.

MR. CHAIRMAN : We are going to discuss.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, ఇది చాలా సందర్భోచితమైన అంశం. ఇంతకంటే రాష్ట్రంలో ముఖ్యమైన అంశమేమీ లేదు. లక్షల మంది ప్రజలు ప్రభుత్వం వైపు చూస్తున్నారు. వీళ్లు ఆచరణలో పెట్టకుండా మాటలు మాత్రమే చెపుతున్నారు.

MR. CHAIRMAN : We are going to discuss.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, ఇది బాధకలిగిస్తున్న అంశం సార్. నేను ఇక్కడ ఊరికే నిలబడలేదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ దాదాపు పది సంవత్సరాలు ఈ రాష్ట్రంలో అధికారంలో కొనసాగింది. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా....

(అంతరాయం)

చంద్రబాబునాయుడు గారు ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. రుణాల రీషెడ్యూలులో ఇబ్బందులున్నా, నూరు ఆరైనా, ఆరు నూరైనా రుణ మాఫీకి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది, చిత్తశుద్ధితో ఉంది, అందుకు ఎన్ని ఇబ్బందులొచ్చినా మేము ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాం, దానికి మీరు ఏ మాత్రం ఆందోళన చెందవలసిన పని లేదు. తప్పకుండా రుణ మాఫీ చేసి తీరుతాం.

MR. CHARIAMAN: We are going to discuss.

Now, the House is adjourned Tea Break for 15 minutes.

(Then the House, adjourned for Tea Break at 11-22 a.m.)

* * *

11.50am

**(AFTER BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 11.52 A.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

***

## 2014-15 బడ్జెట్‌పై మొదటిరోజు సాధారణ చర్చ

**MR. CHAIRMAN: All questions are postponed, including Questions 1 to 3. Now, discussion on Annual Financial Statement (Budget) for 2014-2015. Sri Changal Rayudu, please initiate the discussion.**

శ్రీ బి.చంగల్ రాయుడుః అధ్యక్షా, 2014-15 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ పై జరుగుతున్న చర్చలో పాలు పంచుకోవడానికి అవకాశం కల్పించిన మీకు నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ బడ్జెట్‌ను హౌస్‌కు శ్రీ యనమల రామకృష్ణుడు గారి తరఫున ప్రజెంట్ చేసిన మంత్రి వర్యులు శ్రీ పి. నారాయణ గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గతంలో శాసనసభలో ఓట్ ఆన్ ఎకౌంట్ ప్రవేశపెట్టినటువంటి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారికి ఇక్కడ సభ దృష్టికి తీసుకొచ్చినటువంటి మన యల్.ఒ.పి శ్రీ సి.రామచంద్రయ్యగారికి నా ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తున్నాను. 2014-15 అడహాక్ బడ్జెట్‌గా తీసుకురాబడి ఇప్పుడు పూర్తిస్థాయి లో బడ్జెట్ మన ముందుకు వచ్చింది.

అధ్యక్షా, ఒక ప్రత్యేకమైనటువంటి పరిస్థితుల్లో ఈ బడ్జెట్‌ను ఇక్కడ ప్రవేశపెట్టడం జరిగింది. ఒకే బడ్జెట్‌ను రెండు ప్రభుత్వాలు, పరస్పర వ్యతిరేకమైనటువంటి రెండు పార్టీలు ప్రవేశపెట్టడం జరిగింది. ఆనాడు ప్రతిపక్షంలో వున్నటువంటి వాళ్లు ఇప్పుడు పాలకపక్షంలో వున్నారు. పాలకపక్షంలో వున్నటువంటి మేము ప్రవేశపెట్టినటువంటి ఈ అడహాక్ బడ్జెట్‌ను పూర్తి బడ్జెట్‌గా తీసుకురావడం జరిగింది. జనరల్ ఎలక్షన్స్ తరువాత వచ్చినటువంటి ఈ బడ్జెట్‌లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకనుగుణంగా ఈ బడ్జెట్ వుంటుందని అందరూ అనుకోవడం జరిగింది. కాని ఇక్కడ ఇది ఒకేసారి టు ఇన్ వన్ బడ్జెట్‌గా తయారయ్యింది. ముఖ్యమంత్రి గారు చెప్పిన భాషలో గాని, గౌరవ అర్థిక మంత్రిగారు ఇచ్చిన ఫైనాన్సియల్ స్టేట్‌మెంట్‌లో గాని, మన మంత్రి వర్యులు శ్రీ పి. నారాయణగారి నోటి నుంచి వచ్చిన మాటల రూపంలోగాని, రెండు సంవత్సరాల ఒక్క రోజు 23 జిల్లాల ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ – మిగిలినటువంటిది ప్రస్తుత బడ్జెట్‌గా చెప్పడం జరిగింది. వాటిని అధారం చేసుకుని ఒక ఫైనాన్సియల్ స్టేట్‌మెంట్ తయారు చేయడం జరిగిందని Preambleలోనే చెప్పడం జరిగింది. ఇది పూర్తి బడ్జెట్ అని చెప్పలేము. ఇంకా హెచ్చు తగ్గులున్నాయి. ఇంకా ఆస్తులు పెరిగే అవకాశం వుందని మన ముఖ్యమంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ద్వారా అర్థమవుతోంది. ఒక ప్రక్క బడ్జెట్‌ను సమర్పిస్తూ, ఇంకా దీనిలో కొన్ని చేర్చాల్సి వుంది మన ఆస్తులు పెరుగుతాయని చెప్పడంలో కొంత గందరగోళం వుందని నేను భావిస్తున్నాను. బడ్జెట్‌ను హౌస్‌కు ప్రజెంటేషన్ చేశారు, ప్రజల దృష్టికి వెళ్లిపోయింది. అయినా ఇంకా ఆదాయం వచ్చేది వుంది, ఇంకా కాలిక్యులేట్ చేసేది వుంది అని స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారే ఇచ్చినటువంటి స్టేట్ మెంట్ ద్వారా కొంత గందరగోళం కనిపిస్తోందని నేను భావిస్తున్నాను. సభ్యులందరి దృష్టిలో కూడా అదే వుందని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే స్వయాన రాష్ట్రాధినేత అలాంటి స్టేట్‌మెంట్ ఇవ్వడం వల్ల మనం సభ్యులుగా నవ్వాలా, ఏడవాలా లేకుంటే నిశ్శబ్దంగా వుండి పోవాలా? ఈ సందర్భంగా గౌరవ సభ్యులు శ్రీ సింగం బసవపున్నయ్య గారు చెప్పినటువంటి ఒక చిన్న కథ గుర్తుకొస్తోంది. "ముప్పై సంవత్సరాలుగా పిల్లలు లేనటువంటి ఒక మహారాజుగారికి సాయంత్రం ఆరు గంటలకు ఒక కొడుకు పుడితే మా మహ రాజు గారికి కొడుకు పుట్టాడని జనమంతా ఆనందంతో వుంటారట. అదేరోజు రాత్రి పన్నెండు గంటలకు రాజు గారి

ఆమ్మగారు చనిపోతారు. ఉదయాన్నే రాజు గారిని చూసేందుకు జనాలు తండోప తండాలుగా వస్తారు. రాజు గారిని చూసి నవ్వుదామా, మా అమ్మగారు చనిపోతే మీకు నవ్వు వచ్చిందా ఆని రాజుగారు ఆనుకుంటారేమో, పోనీ ఏడుద్దామా నాకు చాలా కాలానికి కొడుకు పుడితే మీరు ఏడుస్తున్నారా అని ఆనుకుంటారేమో అని నిశ్శబ్దంగా రాజు గారిని చూసి అక్కడినుండి వెళ్లి పోయారట ". ఈ రోజు పరిస్థితి కూడా అలాగే వుంది అధ్యక్షా.

శ్రీ జూపూడి ప్రభాకరరావుః ఎవ్వరికీ అర్థం కాలేదు.

శ్రీ బి.చంగల్ రాయుడుః మళ్లీ చెప్పమంటారా? Once more అంటారా?

SMT. PAMIDI SAMANTHAKAMANI: No more, no more.

శ్రీ బి. చంగల్ రాయుడు ః అధ్యక్షా, భవిష్యత్తులో కూడా ఇటువంటి వాతావరణమే వుండేందుకు ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి కాబట్టి ప్రభుత్వం ఇచ్చినటువంటి స్టేట్ మెంట్‌కి ప్రభుత్వమే కట్టుబడి వుండాలి. వచ్చే సంవత్సరం కావాలంటే పెంచుకోండి తగ్గించుకోండి. ఒక వైపు స్టేట్ మెంటు ఇస్తూ మరో ప్రక్క మాకే అనుమానాలున్నాయి, ఆస్తులు పెరుగుతాయి, అప్పులు తెచ్చుకుంటాం అంటే ఎలా? ఉదాహరణకు తెలంగాణా రాష్ట్రంలో వున్నటువంటి కమర్షియల్ టాక్సుల నుండి రూ.670 కోట్లు తిరిగి రాబట్టుకోగలిగాము. ఉమ్మడి రాష్ట్రంలో వున్న దానికి వారు క్లెయిమ్ చేస్తే ఆర్థికశాఖ వారు ఎక్సర్‌సైజ్ చేసి దాదాపు రూ. 700 కోట్లు తిరిగి రాబట్టుకోగలిగాము. అ విషయంలో We have to appreciate the department. ఇలాంటి పరిస్థితుల్లో ఈ బడ్జెట్ మన ముందుకొచ్చింది. మద్రాసు నుండి విడిపోయినప్పటి రోజులకు, ఇప్పుడు ఉన్న వాతావరణానికి మధ్య కొన్ని పోలికలు కనిపిస్తున్నాయి. తమిళనాడు నుంచి కర్నూలుకి వచ్చినప్పుడు మొదట రూ. 9 కోట్ల రూపాయలతోను, మొదటి సంవత్సరం రూ.28 కోట్ల రూపాయలతోను, తరువాత రూ. 38కోట్ల రూపాయలతోనూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. మూడు సంవత్సరాల బడ్జెట్‌ను పెట్టిన తరువాత ఇక్కడ కూడా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆనాటి ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కళా వెంకట్రావు గారు నాలుగు నెలలకు ప్రవేశపెట్టి ఒక ఫైనాన్స్ స్టేట్ మెంట్ ఇచ్చారు.

మ.12.00

క్రికెట్ ఆడేటప్పుడు ఎంత వెనక్కి వెళ్ళి బాల్ వేస్తే అంత వేగంగా వెళుతుందంటారు కదా! ఆ విధంగా నేను కొంచెం వెనక్కి వెళ్ళి మన రాష్ట్ర పరిస్థితుల్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మార్చి 20, 1957 సంవత్సరంలో అడ్‌హాక్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ సమయానికి విజయనగరం, ప్రకాశం, రంగారెడ్డి జిల్లాలు లేవు. మొత్తం 20 జిల్లాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభా 3.13 కోట్లతో దేశంలో 4వ స్థానం కాగా, విస్తీర్ణంలో 1,06,041 స్క్వేర్ మైల్స్, లేదా 1,69,666 స్క్వేర్ కిలో మీటర్లతో దేశంలో 5 వ స్థానంలో ఉండేది. అప్పటి మన రాష్ట్ర బడ్జెట్ గురించి మూడు ముక్కలు చెప్పి మళ్ళీ ఈ బడ్జెట్‌లోకి వస్తాను. ఆ రోజు ఆదాయం రు.40.41 కోట్లు, ఖర్చులు రు.47.41 కోట్లు కాగా, లోటు రు.6.90 కోట్లు. కేపిటల్ అవుట్‌లే రు.19.85 కోట్లు. ఇయర్ క్లోజింగ్ బేలన్స్‌లో రు.4.27 కోట్లు. రివైజ్డ్ ఎస్టిమేట్స్ రు.47.45 కోట్లు. ఆనాడు నాకు తెలిసినంతవరకూ 20 జిల్లాలే ఉన్నాయనే విషయంలో ఎలాంటి అనుమానం లేదు. ఒకవేళ ఇంకా ఏమైనా ఉన్నాయంటే సరిదిద్దుకుంటాము. వారి తరువాత కళా వెంకటరావుగారి ప్లేస్‌లో బి.గోపాలరెడ్డి గారు ఆర్థికశాఖామాత్యులుగా ఫుల్ బడ్జెట్‌ను ప్రజెంట్ చేయడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ ః కళా వెంకటరావు, గోపాలరెడ్డి గార్లంటే మద్రాసు స్టేట్ అనుకున్నాము.

శ్రీ బి.చంగల్‌రాయుడు ః నేను మద్రాసుగురించి మాట్లాడడంలేదు. తెలుగువాళ్ళకి ఒక రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి మాట్లాడుతున్నాను. రాష్ట్రం ఏర్పడకముందు తెలుగువాళ్ళు 3.13 కోట్లు ఉన్నారనీ, వారికి తెలుగురాష్ట్రం అవసరమనే అభిప్రాయంతో ఒక కమిటీ వేసినప్పుడు ఇంకొక 45 వేల మంది తెలుగువాళ్ళు మన చుట్టుపక్కల ఉన్నారనీ, వాళ్ళని కూడా కలుపుకోవాలని చెప్పి బళ్ళారిని మరియు తిరుత్తణిని రాష్ట్రానికి తీసుకోవాలనుకున్నారు. కానీ తీసుకోలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు చెప్పేది 1958 బడ్జెట్టా?

శ్రీ బి.చంగల్‌రాయుడు ః 1957-58 బడ్జెట్ గురించి చెప్తున్నాను.

డాక్టర్ ఎమ్. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు)ః ఛైర్మన్‌గారూ, మీరు అప్పుడు రాజకీయాలలో ఉన్నారు కదా? మీకు అన్ని విషయాలు తెలిసే ఉంటాయి.

మిస్టర్ ఛైర్మన్ ః నేను అప్పుడు విద్యార్థిని.

శ్రీ బి.చంగల్‌రాయుడు ః బి.గోపాలరెడ్డిగారు ఇచ్చినటువంటి బడ్జెట్ స్టేట్‌మెంట్ కూడా ఒక్కసారి చూడాల్సిన అవసరముంది. నాకు ముందు వాళ్ళు నాలుగు నెలలది ఇచ్చినప్పటికీ కూడా 12 నెలల బడ్జెట్‌ను ప్రవేశ పెట్టానని చెప్పి బడ్జెట్ ఎస్టిమేషన్‌లో రు.50.33 కోట్లు., రెవెన్యూ ఎస్టిమేషన్‌లో రు.55.53 కోట్లు. స్టాండింగ్ ఛార్జెస్ రు.53.55 కోట్లు. ఇక్కడ కొన్ని నగ్న సత్యాలున్నాయి. ఈరోజు మంత్రి పుల్లారావుగారు రు.129 కోట్లను శ్రీ వెంకటేశ్వరా వ్యవసాయ యూనివర్సిటీకి కేటాయించడం జరిగిందని చెప్పారు. నేను వెటర్నరీ యూనివర్సిటీ బోర్డ్ మెంబర్‌గా ఉన్నప్పుడు రు.600 కోట్లు యూనివర్సిటీకి కేటాయించినా సరిపోలేదు. అయితే అప్పుడు సమైక్య రాష్ట్రంలో ఉన్నాము. అప్పట్లో బి.గోపాలరెడ్డిగారు ఒకమాట చెప్తూ కళా వెంకటరావుగారు ప్రవేశపెట్టిన 1955-56 సంవత్సరం రెవెన్యూ ఎస్టిమేట్స్, 1956-57 సంవత్సరం బడ్జెట్ ఎస్టిమేట్స్ సభ దృష్టికి తీసుకువచ్చారు. మొత్తము రు.72 లక్షల రూపాయలు ఎడ్యుకేషన్‌కి కేటాయిస్తే అందులో ప్రైమరీ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సరి సమానంగా రు.22లక్షల చొప్పున వచ్చింది. ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే అప్పటికీ, ఇప్పటికీ ఉన్న తేడా కొరకు ఇవన్నీ చెప్పడం జరుగుతోంది. ఇప్పుడు మన యనమల రామకృష్ణుడుగారు 5 కోట్ల జనాభాకు 13 జిల్లాలకు కలిపి (1,00,125 స్క్వేర్ మైల్స్, 1,60,200 స్క్వేర్ కిలో మీటర్స్) ఇంటెరిమ్ బడ్జెట్ రు.1,11,824 కోట్లు. అందులో ప్రణాళికేతర వ్యయానికి రు.85,151 కోట్లు, ప్రణాళికా వ్యయానికి రు.26,673 కోట్లు ప్రతిపాదన చేశారు. ఇది పెద్ద అంకెల గారడీ. అందుకే కొంచెం ఎక్కువ సమయమిస్తే ప్రతి అంశం మీద కూలంకషంగా వెళ్ళాలనే ఉద్దేశ్యంతో కసరత్తు చేయడం జరిగింది. కొత్తగా వచ్చినవాళ్ళని పనిగట్టుకుని విమర్శించాలని లేదు. ఈ తెలుగు ప్రజలకి అన్యాయం జరగకుండా ఉండడానికి కొంచెం న్యాయబద్ధతకు ఇది ఉపయోగపడుతుందని భావిస్తున్నాను.

అధ్యక్షా, బెజవాడ గోపాలరెడ్డి గారు ఆర్థికశాఖామాత్యులుగా ఉన్నప్పుడు పోలీసు లైన్స్ కట్టుకోవడానికి తక్కువ వడ్డీకే 50 శాతం నిధులిస్తామంటే, మీకు వడ్డీ చెల్లిస్తూ మేము పోలీసు లైన్స్ కట్టుకోలేము మీ డబ్బు మాకు వద్దని కేంద్రానికి తిరిగి సలహాలు ఇచ్చినటువంటి ఆర్థిక మంత్రి వారు. అదే ఈరోజు మేము డబ్బు ఇస్తామంటే ఎంత వడ్డీ రేటైనా ఫరవాలేదు తీసుకుందామనే పరిస్థితి వచ్చింది. అందుకే కదా రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టి హడ్కో వడ్డీలకు కడుతున్నారు.

అధ్యక్షా, ఇక ఈ బడ్జెట్‌లో చంద్రబాబునాయుడుగారు చేసినటువంటి పాదయాత్రలో రైతులతో పంచుకున్న బాధలను, అక్కడ కనబడిన పేద రైతు బాధలను కని విని ఆయన చలించి హృదయ స్పందనతో చేసినటువంటి హామీలు, వాగ్దానాల ఆధారంగా ఈ బడ్జెట్ ముఖచిత్రం రాగలిగిందని ఉపోద్ఘాతంలో చెప్పారు. చంద్రబాబునాయుడుగారు అక్టోబర్ 2, 2012 నుండి చేసిన పాదయాత్ర ద్వారా మొత్తం 2876 కిలోమీటర్లు తిరిగారు. పది కిలోమీటర్లకి ఒక్కొక్క అనౌన్స్‌మెంట్ చొప్పున మొత్తం 280 అనౌన్స్‌మెంట్స్ చేశారు. ప్రజలయొక్క ఆలోచనను, మనసును, బాధలను, అభ్యర్థనలను తెలుసుకుని వెంటనే ఆ అనౌన్స్‌మెంట్స్‌ను ఇచ్చేశారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడుగారిలో మార్పు వచ్చింది. దానిని స్వాగతిస్తున్నాము. తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ నవ్వేవారు కాదు. ఇప్పుడు ఎక్కడ కనబడినా నవ్వుతున్నారు.

శ్రీమతి పి.శమంతకమణి : మా ముఖ్యమంత్రిగారు నవ్వితే ఏమిటి? నవ్వకపోతే ఏమిటి? వాళ్ళకేం నష్టం?

మిస్టర్ ఛైర్మన్ : నవ్వుతో ఆకర్షణ చేస్తున్నారేమో?

శ్రీ సి.రామచంద్రయ్య : నవ్వితే సంతోషం. అకర్షణే డేంజర్.

(అంతరాయం)

శ్రీమతి పి.శమంతకమణి : అందుకే మా పార్టీలోకి రెక్కలు కట్టుకుని వస్తున్నారు.

శ్రీ సి.రామచంద్రయ్య : అదే ముసలమవుతుంది గుర్తుపెట్టుకోండి.

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, మీరెప్పుడూ నవ్వుతూ ఉంటారు. మిమ్మల్ని చూసి మేమంతా ముచ్చట పడుతూ ఉంటాము. మీకు ఎప్పుడైనా కోపమొస్తే అప్పుడు భయపడుతూ ఉంటాము. పి.వి.నర్సింహారావుగారు సాధారణంగా ఎప్పుడూ నవ్వేవారు కాదు. ఒకరోజు అల్లూరి సుభాష్ చంద్రబోస్‌గారు క్యూలో నుంచుని ఆయన దగ్గరికెళ్ళారట. ఆయన చూసి బోస్ ఏమిటి పని? అంటే పనేంలేదండీ మీరు నవ్వితే చూసిపోదామని వచ్చాను అని బోస్ అన్నారట. ఆ విషయం టీ.విలలోనూ, పేపర్లలోనూ వచ్చింది.

12.10pm

స్వతహాగా చంద్రబాబు నాయుడు గారు చాలా రిజర్వుడుగా, ఇండిపెండెంట్‌గా ఉంటారు. పెద్దగా నవ్వడం జరిగేది కాదు. ఎట్లా ఉన్నారంటే వారు చెప్పిన ప్రకారంగా.. చంద్రబాబు నాయుడు గారు పాదయాత్ర చేశారు. ప్రజల కష్టాలు చూశారు, ఇచ్చారు అని ఆయనే చెబుతున్నారు కదా. ఆ కష్టాలు చూసి నవ్వు ఎట్లా వస్తుంది అధ్యక్షా? అధ్యక్షా... నాకు తెలియక అడుగుతున్నాను. ఇవాళ కష్టాలు తీర్చే శక్తి ప్రజలు చంద్రబాబు నాయుడు గారికి ఇచ్చినందుకు, నవ్వు రాకుండా ఏడుపు వస్తుందా? ఆ నవ్వుని చూసి కూడా సహించలేకపోతే ఎట్లా?

మిస్టర్ ఛైర్మన్ః మంచిదంటున్నాడమ్మా, ఆహ్వానిస్తున్నాడు..

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః మీరు (గత ప్రభుత్వం) పెట్టిన కష్టాలకి, ఇబ్బందులకి ఎవ్వరూ కూడా నవ్వుకోలేదు. ఇవాళ అవన్నీ కూడా నెరవేర్చడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. మీరు చేసిన ఘనకార్యానికి మీ పని అయిపోయింది. ఏదో నలుగురు ఇక్కడ (సభలో) కూర్చున్నారు. ఇంకో రెండ్రోజులు ఆగితే అది కూడా పోతుంది.

శ్రీ సి. రామచంద్రయ్యః కాదమ్మా... రేపు గణాంకాల తరువాత చూపిస్తాను మా పెర్ఫార్మెన్స్ ఏమిటనేది.

శ్రీ బి. చంగల్‌రాయుడుః అధ్యక్షా, నవ్వకపోవడం ఒక జబ్బు. అప్పటి ప్రధాని పి.వి.నర్సింహారావు గారు స్వయంగా ఒప్పుకున్న మాటది.

మిస్టర్ ఛైర్మన్ః నవ్వకపోవడం కూడా ఒక కళ.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా, ఎవరెక్కడుంటారనేది ఎవ్వరికీ తెలియదు. అంతా ఓటరు దేవుళ్ల చేతిలో ఉంటుంది. ఇదే పద్ధతిలో జరుగుతూ ఉంటే ఇక్కడి వాళ్లు (ప్రతిపక్షం) అక్కడికి (అధికార పక్షం), అక్కడి వాళ్లు ఇక్కడికి వచ్చి పోతుంటారు. అంతవరకు ఓపికపట్టాలి తప్ప, ఇంకేం లేదు. రాజకుమారి గారు చెప్పినట్టు..

మిస్టర్ ఛైర్మన్ః మాట్లాడకపోవడం, నిర్ణయం తీసుకోకపోవడం కూడా ఒక ఆర్ట్ అండీ.

శ్రీ సి. రామచంద్రయ్యః కాదు సార్, నవ్వడం ఒక వరం, నవ్వకపోవడం ఒక శాపం.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా, గతంలో హౌస్‌లో రాజశేఖర్ రెడ్డి గారు చంద్రబాబు నాయుడి గారి గురించి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ః ' నవ్వు నాలుగందాల చేటు ' అని పాత సామెత కూడా ఒకటుంది. అది కూడా విన్నారు కదా?

శ్రీ బి. చంగల్ రాయుడుః నవ్వుతూ బతకాలిరా అని ఒక సినిమా కూడా వచ్చింది. రాజశేఖర్‌రెడ్డిగారు చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి మాట్లాడుతూ, ‘ ఏమయ్యా, నాయుడు గారూ, నవ్వితే నీ సొమ్మేం పోతుంది, నీకేమన్నా శాపం పెట్టారా నవ్వకూడదని ’ అని అన్నారు. సో, నేను చంద్రబాబు నాయుడి గార్ని తప్పు పట్టడం లేదు. నవ్వడం మంచిది. అదొక వరంగా నేను భావిస్తున్నాను. ఇప్పుడు ఆయన నవ్వుతూ చెబుతున్నాడు. అతనిలో ఒక ఆనందం ఏర్పడింది. Whatever is in the mind, that comes out during the talk అని అంటారు. ఆయనకేమో అన్నీ చెయ్యాలని ఉంది. కానీ, చెయ్యలేని పరిస్థితి ఉంది. దాని గురించి కూడా ఒక మాట చెబుతాను.

అధ్యక్షా, గుంటూరులో జూన్ 8 ఆదివారం రాత్రి 9 గంటలకు 5 సంతకాలు పెట్టారు. అది కూడా ప్రస్తావనలో వచ్చింది. యాక్చువల్‌గా బడ్జెట్‌లో రాదు. 5 సంతకాలకు ప్రాధాన్యతనిచ్చి చేశారని అన్నారు. మంచిది. నిన్న నేను దాదాపు 12 న్యూస్‌పేపర్ల ఎడిటోరియల్స్ చదివాను. ఒక్కొక్క పేపరు చదువుతూపోతుంటే, రెండు పేపర్లు దాదాపు సమానంగా రాశాయి. ఒక పేపరు మాత్రం బద్ధ వ్యతిరేకంగా రాసింది. హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, డెక్కన్ క్రానికల్ అయితే న్యూట్రల్‌గా రాశాయి. విశాలాంధ్ర, ప్రజాశక్తిని రెండుసార్లు చదవాలి. అంటే ఈ ఎడిషన్, ఆ ఎడిషన్ చదవాలి. అన్నీ చదివితే, ఒక్కొక్కరు ఒక్కో విధమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఒక పేపరు ఇంకాస్త ముందుకుపోయి, ‘రెండు హామీలు నెరవేర్చినటువంటి చంద్రబాబు నాయుడు’ అని ఎడిటోరియల్‌లో చెప్పేసింది. అధ్యక్షా, 5 సంతకాల్లో 2 హామీలు ఇప్పటికే నెరవేరి sanctify అయిపోయాయి. Sanctum sanctorium వచ్చేసిందని ఒక పేపర్లో చెప్పేశారు. ఈ బడ్జెట్‌లో పెన్షన్ల కోసమంటూ వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, పద్మశాలీలకు, గీత కార్మికుల కుటుంబాలకు రూ.200 నుండి రూ.1000 కు పెంచారు. అలాగే, ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ పర్సన్స్‌కు రూ.500 నుండి రూ.1000 పెంచడాన్ని కూడా మేం స్వాగతిస్తున్నాం. Above 80 per cent disability ఉన్న వాళ్లకు రూ.1500 పెన్షన్ ఇస్తామన్నారు. ఆ విధంగా వారు మాటిచ్చారు, మాట నిలబెట్టుకున్నారు. చాలా సంతోషం. అయితే, it is partly implemented.

అధ్యక్షా, 2012 నుండి నేటి వరకు వితంతు ఫించన్లకు దరఖాస్తులు తీసుకోలేదు. వృద్ధాప్య ఫించన్లకు కూడా తీసుకోలేదు. కొత్తగా వికలాంగుల దరఖాస్తులు తీసుకోలేదు. దాదాపు ఈ 75,000 దరఖాస్తులతో బాటుగా, మరో 15,000 దరఖాస్తులు మన జిల్లాల్లోనే పెండింగులో ఉన్నాయి. దీన్ని fully covered అంటారా, partly covered అంటారా అన్నది ఆ పత్రికల వాళ్లకే తెలియాలి. అలాగే, అధికార పార్టీ వారికి, మంత్రి గారికి తెలియాలి. మా దృష్టిలో partly covered అని మేం చెబుతున్నాము. అది కూడా పూర్తి స్థాయిలో కవర్ కాలేదు.

ఇది కూడా నా సలహా మటుకే. మీరు దయచేసి 2004 లో ఇచ్చిన మాదిరిగా పెన్షన్లు ఇవ్వొద్దు తల్లీ. ఆ విధంగా ఇవ్వొద్దని నేను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అప్పట్లో నాలుగు నెలలకు ఒకసారి వాళ్లందర్నీ జన్మభూమి పేరుతోనో, కర్మ భూమి పేరుతోనే పిలిచి కూర్చోబెట్టి మీరు పెన్షన్లు ఇస్తూ వచ్చారు. అయితే, ఈ పెన్షన్లనేవి మనకు జీతమొచ్చినట్లుగా, లెజిస్లేటర్లకు జీతాలు వచ్చిన మాదిరిగా ఉండాలి. ప్రతి నెలా చివరి రోజు రాత్రి 12 గంటలు దాటగానే, మన అక్కౌంట్లో జీతాలు వచ్చి పడుతున్నాయి. లేదంటే, మీరు ప్రత్యేకంగా శ్రద్ధ వహించడం వల్ల మరుసటి రోజు ఉదయం 9 గంటలకల్లా మా అక్కౌంట్లలో డబ్బు వచ్చి

పడుతున్నది. కాబట్టి, పెన్షనర్లకు ప్రత్యేకంగా బ్యాంకు అక్కౌంట్లు ఓపెన్ చేయించి, వాళ్ల బ్యాంకు అక్కౌంట్లలోకే నేరుగా డబ్బు పడే విధంగా, సెల్‌కు మెసేజ్ వెళ్లే విధంగా, సెల్ ఉంటే వాళ్లకి ఏటీఎం సౌకర్యం కల్పించినట్లయితే బాగుంటుంది. వృద్ధులకు వాళ్ల కోడళ్ల దగ్గరో, కొడుకుల దగ్గరో ఏటిఎం ఉంటుంది కాబట్టి, వాళ్లు తీసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి, ఆ సిస్టంలో మోడ్రన్ టెక్నాలజీని ఉపయోగించి వారికి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిందిగా నేను వారికి సూచనలిస్తున్నాను. దానివల్ల మీక్కూడా మంచి పేరు వస్తుందని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఇంతకుముందు అవలంబించిన పద్ధతుల్నే గనుక మీరు అవలంబిస్తే, మీకు తిరిగి చెడ్డపేరు వస్తుంది. అది కూడా మీరేదో, మీ ఇంట్లో సొత్తు ఇచ్చినట్టు భావిస్తే మాత్రం ఇప్పటికే మీరు పది సంవత్సరాలు సెలవులో ఉన్నారు. ఇంకా మరో పదిహేను సంవత్సరాల పాటు సెలవులో ఉండాల్సొచ్చే పరిస్థితి వస్తుంది.

అధ్యక్షా, మనం మిగిలిన 4 సిగ్నేచర్ల గురించి కూడా మాట్లాడుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యోగస్తులకు రిలీఫ్ ఇచ్చామంటున్నారు. 58 నుండి 60 ఏళ్లకు పదవీ విరమణ వయో పరిమితి పెంచామంటున్నారు. పెంచింది వాస్తవమే. మా మిత్రులు కామ్రేడ్స్‌నో, ఉపాధ్యాయ వృత్తి నుండో, గ్రాడ్యుయేట్ల నుండో వచ్చిన వ్యక్తులను అడగాలి. ఎయిడెడ్ స్కూళ్లలో పని చేస్తున్న ఎవ్వరికీ అది అప్లికబుల్ కాలేదు. గవర్నమెంట్ మనీనే. కోపరేటివ్ సెక్టార్ వాళ్లకు అమలు కాలేదు. ఫైనల్‌గా టిటిడిలో నాన్ టీచింగ్ స్టాఫ్‌కు ఇంప్లిమెంట్ అయ్యింది, టీచింగ్ స్టాఫ్‌కు ఇంప్లిమెంట్ కాలేదు. గురుకుల పాఠశాలలకు రాలేదు. ఇవన్నీ కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి మనం సభాముఖంగా తీసుకువచ్చాము. ప్రతి ఒక్కరూ ఈ పక్క నుండి కొంత మంది, ఆ పక్క నుండి కొంత మంది అడిగారు. తప్పనిసరిగా జీఓ ఇష్యూ చేసేటప్పుడు, మిమ్మల్ని సంప్రదించి, జీఓ ఇష్యూ చేస్తామని ముఖ్యమంత్రి గారే స్వయంగా చెప్పారు. హ్యూమన్ రిసోర్సెస్ మినిస్ట్రీ కూడా చెప్పారు. వాళ్లకు కూడా రికార్డెడ్‌గా జీఓ ఇచ్చి వాళ్లని ప్రొటెక్ట్ చేయవలసిన బాధ్యత ఉంది. దీన్ని మీరు ఏ భాషలో చెప్పుకున్నా, మేం మాత్రం partly covered అని మా భాషలో చెబుతాము.

అధ్యక్షా, బెల్టుషాపుల రద్దు గురించి ఒక సంతకం పెట్టారు. 1985 లో ఈ హౌస్ ఉంది. తరువాత వద్దనుకున్నారు. ఒక సంతకం పెట్టారు. హౌస్ రద్దయిపోయింది. ఉన్నదాన్ని రద్దు చేసేందుకు, లేని దాన్ని తెచ్చుకునేందుకు ముఖ్యమంత్రి గారి సంతకం అవసరం. కానీ, లేని దాన్ని రద్దు చేసే దానికి కూడా ముఖ్యమంత్రి సంతకం అవసరమా? ఎక్సైజ్ యాక్టులో గానీ, ఎక్సైజ్ పాలసీలో గాని బెల్టుషాపు అనే పదం ఎక్కడైనా ఉందా? లేనిదాన్ని రద్దు చేసేందుకు ముఖ్యమంత్రి గారి సంతకం అవసరమా?

శ్రీమతి కిమిడి మృణాళిని: అనాథరైజ్డ్‌గా చాలా బెల్టుషాపులున్నాయి.. వేల సంఖ్యలో ఉన్నాయి.

(అంతరాయం)

శ్రీ బి.చంగల్ రాయుడు: మంత్రి గారు చెప్పినట్టు ఈ రోజుకి కూడా బెల్టుషాపులు నడుస్తున్నాయి. అందులో అనుమానం లేదు. ఇంతకుముందు కూడా కాంగ్రెస్ పాలనలో బెల్టు షాపులున్నాయి. అంతకుముందు తెలుగుదేశం గవర్నమెంట్‌లో కూడా బెల్టు షాపులున్నాయి. కానీ, చట్టంలో బెల్టుషాపులు అన్నమాట లేదు. ఎక్సైజ్ యాక్టులో గానీ, పాలసీలో గానీ లేదు. కానీ, ప్రజల చెవుల్లో పూలు పెట్టారనేందుకు ఈ సంతకం పెట్టారని సభాముఖంగా నేను

తెలియజేసుకుంటున్నాను. ఎవరి చెవుల్లో మీరు పూలు పెట్టాలనుకుంటున్నారు? అధికారం రాక ముందు పూలు పెట్టారు. అధికారం వచ్చిన తరువాత కూడా చెవిలో పూలు పెడతారా మీరు? అధ్యక్షా, లేని దానికి సంతకం పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని వీళ్లకి తెలియదా? అని అడుగుతున్నాను. చట్టంలో లేని దాన్ని రద్దు చేసేందుకు మీ సంతకాలు అవసరమా?..

శ్రీ వెంకట సతీష్ కుమార్‌రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ప్రొవొకేటివ్ ల్యాంగ్వేజీ మంచిది కాదు. బెల్టుషాపుల గురించి సభ్యులు చెబుతున్నప్పుడు, వాటిని నిర్మూలిస్తామనే దాని మీదనే సంతకం పెట్టాము.

శ్రీ బి. చంగల్ రాయుడు: చట్టంలో ఉంటే కదా? చట్టంలోనే లేదు. లేనిదాన్ని నిర్మూలించడమెట్లా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: ఆ సాంప్రదాయాన్ని లేకుండా చేయాలన్నదే మా లక్ష్యం.

శ్రీ బి.చంగల్ రాయుడు: అన్ని చట్టాలను ఉపయోగించుకుని బెల్టుషాపులను రద్దు చేయండి. ఆ తరువాత బ్రాందీ షాపులను రద్దు చేయండి. వైన్ దొరకనటువంటి షాపులు, వైన్ లేనటువంటి రాష్ట్రాన్ని తయారు చేయండి.

మ.12.20-12.30

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, గడచిన 10 సంవత్సరాలలో షాపులు లేకుండా అక్రమంగా మద్యం అమ్మినటువంటి చరిత్ర కాంగ్రెస్ పార్టీ నాయకులకుంది.

శ్రీ సి. రామచంద్రయ్య : ఒక సభ్యుడు మాట్లాడేటప్పుడు అధికార పార్టీ సభ్యులు ఈ విధంగా ఆటంకాలు కలుగచేస్తే ఏ విధంగా మాట్లాడగలుగుతారు? వాళ్లకు అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడమనండి. అప్పుడు వీటన్నింటిని contradict చేయమనండి. అంతేకాని ప్రతి దానికి అధికార పక్ష సభ్యులు లేచి మాట్లాడితే ఇక అర్ధం ఏముంటుంది?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, 'చెవిలో పూలు...' ఈ విధంగా మాట్లాడడం provocative language క్రిందకు వస్తాయి. అసభ్యకరంగా ఉన్నాయి కాబట్టి వాటిని విత్‌డ్రా చేసుకోమని సభ్యులను కోరుతున్నాను.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, నేను మాట్లాడిన మాటలు అన్‌పార్లమెంటరీ అయితే సతీష్ రెడ్డి గారు చెప్పినట్లు విత్‌డ్రా చేసుకోవడానికి నాకేమి ఇబ్బంది లేదు. చట్టంలో లేని దానిని రద్దు చేస్తున్నామని ఎందుకు చెబుతున్నారు వాళ్లు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, చెవిలో పూలు అని మాట్లాడటం చాలా provocativeగా ఉంది.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ authorised గా ఉన్నాయా? లేవా? లేని వాటిని రద్దు చేస్తామని చెబుతూ ముఖ్యమంత్రి గారు సంతకం పెట్టారని చెప్పడం చాలా విచారకరం. దీనికి నేను ఒక ఉదాహరణ చెబుతాను.

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులు చెప్పేదేమిటంటే.. అక్రమ మద్యం అమ్మకాలను అరికడతామని చెబితే సరిపోయేది అని అంటున్నారు.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, ఇది ప్రజలకు ముఖ్యంగా మహిళలకు చాలా ఉపయోగకరమైన విషయం. ఎందుకంటే.. అల్పాదాయ వర్గాల కుటుంబాల వారిని మనం ఈరోజు చూస్తే ఆ కుటుంబాలలోని మగవాళ్లు కుటుంబాలను పోషించడం లేదు. ఆడవాళ్లు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో ఉండి ఇళ్లను వాళ్లే గడుపుతున్నారు. ఒక్కొక్కరు తెల్లవారు జామున నాలుగైదు గంటలకు లేచి ఇంట్లో పనులు చేసుకొని ప్రొద్దున 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి ఏడు గంటల వరకు పని చేసి నెలకు ఆరేడు వేల రూపాయలు సంపాదించుకుంటున్నారు. వాళ్లతో మేము ఇంటరాక్ట్ అయినప్పుడు వాళ్లు చెప్పిన విషయం ఏమిటంటే.. బెల్టు షాపులను రద్దు చేస్తే గాని మా కుటుంబాలు బాగు పడవు. అప్పుడే మగవాళ్లు సక్రమమైన రీతిలోకి వస్తారని చెబుతున్నారు.

రెండవ విషయం.. ఇటీవలనే చెన్నైలో జరిగిన ఒక సంఘటనలో 11 అంతస్తుల భవనం కూలిపోయింది. చంద్రబాబునాయుడు గారి ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం తరఫున మేము అక్కడకు వెళ్లడం జరిగింది. ఆ సంఘటనలో ఎవరైతే గాయాలపాలై ఆసుపత్రులలో ఉన్నారో వాళ్లందరి దగ్గరకు వెళ్లి మీరు ఎందుకు ఇక్కడకు వచ్చారని అడిగితే వాళ్లు ఒకటే మాట చెప్పారు. సొంత ప్రాంతాలలో ఉంటే బెల్టు షాపులు ఉండడం వల్ల మగవాళ్లంతా వాళ్లు సంపాదించుకున్న డబ్బును ఆ బెల్టు షాపులలోనే త్రాగడానికి ఖర్చు పెట్టుకుంటున్నారు. ఇక్కడకు రావడం వల్ల కొంత డబ్బును కూడబెట్టుకోవచ్చనే ఉద్దేశంతో వస్తున్నాము. ఈరోజు చంద్రబాబునాయుడు గారు బెల్టు షాపులను రద్దు చేశారు కాబట్టి ఇక మా కుటుంబాలతోపాటు మా స్వగ్రామాలకు వెళ్లిపోతాము. ఇక ఇక్కడకు రాము అని చెప్పడం జరిగింది. బెల్లు షాపులను రద్దు చేసినందుకు చంద్రబాబునాయుడు గారికి చేతులెత్తి దండం పెట్టారు. అది ఇక్కడున్నటువంటి పరిస్థితి.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఇది చాలా సంతోషించాల్సిన విషయం. ఎందుకంటే.. మేము జిల్లాలలో కలెక్టర్, ఎస్పిల సమక్షంలో సమీక్షా సమావేశాలు జరిపినప్పుడు అక్కడున్న ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అధికారులే ఒప్పుకుంటున్నారు. వేల సంఖ్యలో ఉన్నటువంటి బెల్టు షాపులను తీసి వేశాము. రాష్ట్రంలో దాదాపు 90 శాతం వరకు బెల్టు షాపులను మూసివేయడం జరిగింది. ఇంకా ఎక్కడైనా దొంగతనంగా నడుపుతుంటే తెలియజేయండని ప్రత్యక్షంగా ప్రజాప్రతినిధులుగా మేమే చెబుతున్నాం. ఎం.ఎల్.ఏ.లు గాని, మండల ప్రెసిడెంట్‌లు గాని, జడ్.పి.టి.సి సభ్యులు గాని, సర్పంచ్‌లు గాని, మహిళలు గాని వచ్చి ఫలానా చోట బెల్టు షాపు నడుస్తుంది దానిని మూసి వేయండని చెప్పే పరిస్థితి ఈరోజున ఉత్పన్నమైంది. దీనంతటికి కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి మనం ధన్యవాదాలు చెప్పాల్సిన అవసరం ఉంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మహిళల యొక్క ఇబ్బందుల గురించి మరియు వారి కుటుంబాలు ఆర్థికంగా ఏ విధంగా చితికిపోతున్నాయనే విషయం గురించి చాలా చక్కగా చెప్పారు. I appreciate it. మరి, ఆ రోజుల్లో స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు మద్యపాన నిషేధాన్ని పెట్టిన తరువాత మరల చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత పునరుద్దరించారు. ఈరోజు మరల మద్యపాన నిషేధాన్ని పెడతారా? దయజేసి చెప్పండని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, మద్యం వల్ల అంత తీవ్రమైన సమస్య ఉత్పన్నమవుతుందని అన్నప్పుడు మద్యాన్నే రద్దు చేయండి. గతంలో మద్య నిషేధం గురించి పోరాటం జరిగినప్పుడు మేము ప్రధానమైన పాత్రను పోషించాము. ఆ ఉద్యమం కూడా నెల్లూరు నుండి వచ్చింది. ఆరోజు నిషేధం కొరకు నేను ఒక పుస్తకాన్ని వ్రాస్తే ఆ పుస్తకాన్ని అప్పుడున్న ప్రభుత్వం నిషేధించింది. ఆ అనుభవం నాకుంది. ఇప్పుడు కూడా బెల్టు షాపుల నుంచి ఎంత త్రాగుతున్నారు? రెగ్యులర్ షాపుల నుంచి ఎంత త్రాగుతున్నారు. ముందు ఈ లెక్కలను తేల్చండి..

మిస్టర్ ఛైర్మన్ : బాలసుబ్రహ్మణ్యం గారు మీ వంతు వచ్చినప్పుడు డీటైల్డ్‌గా మాట్లాడవచ్చు. Your name is there.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఇది సీరియస్ అంశమని ఇప్పుడు మంత్రివర్యులు చెప్పినందుకు చాలా సంతోషపడుతున్నాను. నూటికి నూరు శాతం బెల్టు షాపులను ఎగడ్బందీగా నిషేధించినా మంత్రి గారు చెప్పిన సమస్య పరిష్కారమవుతుందా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, 'చెవిలో పూలు' అనే మాటను సభ్యులు విత్‌డ్రా చేసుకోవాలి. Please expunge those words.

మిస్టర్ ఛైర్మన్ : సతీష్, నేను చూస్తాను కదా.

శ్రీ బి.చంగల్ రాయుడు : (సతీష్ రెడ్డి గారిని ఉద్దేశించి) – నేను ఒక కమిటీకి ఛైర్మన్‌గా చేశాను. ఏది పార్లమెంటరీ లాంగ్వేజ్, ఏది అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్, ఏది అట్రాక్ట్ అవుతుందో ఘంటాపథంగా చెప్పగలుగుతాను కాబట్టి దాని గురించి మీరు చెప్పాల్సిన అవసరం లేదు. నా లిమిట్స్‌లో నేను మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, మంత్రివర్యులు మృణాళిని గారు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి స్త్రీ జాతి యొక్క ఆవేదనను వెలిబుచ్చినందుకు ఆమెకు నేను రెండు చేతులెత్తి దండం పెడుతున్నాను. అమ్మా– మీరు మంత్రివర్గంలోని సహమంత్రులతో కూడా కూర్చొని చర్చించి తక్షణమే ఈ ఆబ్కారీ విధానాన్ని రద్దు చేసి బ్రాందీ షాపులను రద్దు చేయించమని కోరుకుంటున్నాను. ఇది మంచిది కాబట్టి చేసి చూపించండి. లేని దానిని రద్దు చేయడం ఎందుకని నేను ప్రశ్నించాను తప్పు ఉన్న దానిని రద్దు చేయమని నేను మిమ్ములను అడుగుతున్నాను. బెల్టు షాపులకు బదులు బ్రాందీ షాపులు, బార్లు, పబ్‌లన్నింటిని రద్దు చేస్తామని చెప్పి ఒక సంతకం పెడితే అయిపోతుంది కదా.

(ప్రతిపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

తెలుగుదేశం పార్టీని పెట్టినటువంటిస్వర్గీయ ఎన్.టి. రామారావు గారు చేసిన పనిని, మీ నాయకుని చేత కూడా చేయించమని కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, బార్లు, మద్యం షాపుల గురించి మాట్లాడేటప్పుడు ఒక విషయాన్ని మనందరమూ గుర్తు పెట్టుకోవాలి. ఎప్పుడైతే ఎన్.టి. రామారావు గారు మద్యపాన నిషేధాన్ని అమలులోకి తీసుకువచ్చారో ...

SRI C. RAMACHANDRAIAH: Sir, how he has been given the time? When an Hon'ble Member is on his legs and giving the speech, which you have permitted, how he (referring to Sri Satish Kumar Reddy) is being allowed? ఏమిటి సార్ ఇది?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, ఒక్క నిమిషం..

మిస్టర్ ఛైర్మన్ : సతీష్.. మీ టర్న్ వచ్చినప్పుడు మాట్లాడండి.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, నా ప్రసంగం అయిపోయిన తరువాత సతీష్ కుమార్ రెడ్డి గారికి అవకాశం ఇవ్వండి. నేను ఇక్కడనే ఉండి వింటాను.

అధ్యక్షా, ఇప్పటికి మూడు సంతకాల గురించి మాట్లాడాను. ఇప్పుడు నాల్గవ సంతకం గురించి మాట్లాడతాను.

**రైతుల ఋణమాఫీ విషయానికి వస్తే** – యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఋణమాఫీ మాదిరిగానే నూటికి నూరు పాళ్లు ఋణమాఫీ ఉంటుందని మేమందరం అనుకున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి రైతాంగమంతా అదే విధంగా కోరుకుంటున్నారు. నేను కూడా ఒక రైతునే. అంటే.. అప్పు తీసుకోనటువంటి రైతును. అంతకుముందు దేవీలాల్ గారు రూ.10,000ల వరకు ఋణమాఫీ చేస్తామని చెప్పి చేశారు. అటువంటి మాటనే తెలంగాణలో కెసిఆర్ గారు లక్ష రూపాయల వరకు రద్దు చేస్తామని చెప్పారు. బంగారం తాకట్టుపై తీసుకున్న ఋణం వర్తించదని ఆ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిచే ఒక స్టేట్‌మెంట్ ఇప్పించారు. ఆంధ్రా ప్రజానీకం ఎప్పుడూ కూడా Law abiding citizens. వాళ్లు ఎప్పుడూ కూడా చెప్పిన మాటకు వెంటనే react కారు. తెలంగాణ రాష్ట్రంలో వెంటనే రియాక్షన్ వచ్చి తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో కెసిఆర్ గారి పటాన్ని చెప్పలేనటువంటి భాషలో ఊరేగించి ఆయన దిష్టి బొమ్మలను తగులపెట్టి, ఆయన మెడను వంచి బంగారం తాకట్టుపై తీసుకున్న ఋణాలను కూడా ఇంక్లూడ్ చేయించుకున్నారు. ఈ విషయం అందరికీ తెలుసు. ఇక్కడ రూ.1.50లక్షల వరకు ఋణ మాఫీ గురించి జీ.ఓను జారీ చేశారు. రైతులు మొత్తం ఎంత బాకీ ఉన్నారు. రూ.1.50లక్షల వరకు రద్దు చేస్తే ఎంత అవుతుంది? ఎంత అవుతుందనే దాని మీద ప్రభుత్వం దగ్గర ఏమైనా లెక్కలు ఉన్నాయా? చంద్రబాబు నాయుడు గారు పాదయాత్ర చేస్తూ ఊరూరు తిరిగి నేను అధికారంలోకి వస్తున్నాను, రైతుల ఋణాలను

మాఫీ చేస్తాం కాబట్టి ఈరోజు నుంచి ఒక్క రూపాయి కూడా మీరు చెల్లించవద్దు, బ్యాంకుల చుట్టూ తిరిగి మీ చెప్పులను అరగపెట్టుకోవద్దు, పంట ఋణాల చెల్లింపుల కోసం బ్యాంకుల వద్దకు వెళ్లవద్దు. బ్యాంకు వాళ్లకు మీ తరఫున నేను చెల్లిస్తాను, బ్యాంకుల వద్దకు వెళ్లి మీరు మరల అప్పులు తీసుకోండని చెప్పారు. ఏ ఊరికి వెళ్లినా ఆ విధంగానే చెప్పారు. ఊరూరు తిరిగి 228 అస్యూరెన్స్‌లు ఇచ్చారు. వాటిని నేను మీకు అందజేస్తాను. తీసుకున్న ఋణమంతా రద్దవుతుందని మేమంతా అనుకున్నాము. తెలుగుదేశం ఇచ్చిన ఎన్నికల మానిఫెస్టోలో కూడా Full meals with mutton kabab, chicken roast, fish fry అని అన్నీ చెప్పారు. ఇప్పుడు ఆవకాయ పచ్చడితో ప్లేట్ మీల్స్ అని అంటున్నారు. మధ్యాహ్న భోజనం పెడతానని చెప్పి రాత్రి అవుతున్నా భోజనం వడ్డించకపోతే ఎలా? ఏమంటే దాని మీద కమిటీని వేశాము. ఆ కమిటీ రిపోర్ట్ ఇస్తే కాని చేయలేనని చెప్పారు. దానికీ ఒక సంతకం. ఈ విధంగా ఎంతమందిని మీరు మోసం చేయదలచుకున్నారు? మోసం అనే పదాన్ని ఉపయోగించకూడదు కాని వాళ్లు ఇచ్చినటువంటి మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోతున్నారు? ఫుల్ మీల్స్ ఏమైంది? ప్లేట్ మీల్స్ విత్ ఆవకాయ పచ్చడి ఏమైంది? ఎప్పటి నుండి పెడతారు?

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, రాష్ట్ర విభజనకు ముందు మొత్తం ఋణమాఫీ చేస్తామని చంద్రబాబునాయుడు గారు వాగ్దానం చేశారు. తరువాత అనుకోని పరిస్థితుల్లో కేంద్రంలో అప్పుడున్న యూపీఏ ప్రభుత్వం అనూహ్యమైన పరిస్థితుల్లో రాష్ట్రాన్ని విభజించడం జరిగింది. విభజన తరువాత రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితులన్నీ ఇక్కడున్న మనందరికీ తెలిసిందే.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, మంత్రి గారిని తమ పార్టీ తరఫున సమాధానం చెప్పేటప్పుడు చెప్పదలచుకున్నవి చెప్పమనండి.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులను ప్రజలు కూడా అర్థం చేసుకుంటున్నారు. ఋణమాఫీ కచ్చితంగా జరిగి తీరుతుందని ముఖ్యమంత్రిగారు తెలియజేస్తున్నారు. అయితే ఉన్నటువంటి పరిస్థితులను అర్థం చేసుకొని మనందరమూ కూడా సహకరించాల్సిన అవసరం ఉంది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చాలా చక్కగా చెప్పారు. ఈ వాగ్దానం చంద్రబాబునాయుడు గారు పాదయాత్రలో చేశారు. అక్కడున్నటువంటి ప్రజల ఆక్రందనలు, ఆవేదనలను ప్రతిబింబించాలని చాలా చక్కని కార్యక్రమాన్ని చేపట్టారు. మార్చి,31న తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టారు. అది సమైక్య రాష్ట్రంలో పెట్టారని మంత్రి గారు చెబుతున్నారు. ఆర్థికంగా విశ్లేషణ చేసి ఎంత అవుతుందనే దానిని ఆలోచించి మ్యానిఫెస్టోలో మార్చి, 31న పెట్టారనే విషయాన్ని గౌరవ మంత్రి గారికి గుర్తు చేస్తున్నాను.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, రైతు ఋణ మాఫీ గురించి ఇక ఫుల్‌స్టాప్ పెడతాను. మంత్రిగారు కొద్దిగా బాధపడినట్లున్నారు. నేను వేరే విషయం గురించి మాట్లాడతాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, ఇటువంటి సమయంలో ఏ రాజకీయ పార్టీ నాయకుడు మాట్లాడినా చమత్కారాలుంటాయి, విమర్శలుంటాయి. బడ్జెట్ స్పీచ్‌లో అటువంటివి ఉండడం సహజం. ఎవరూ కాదనలేము. సలహాలు కూడా ప్రభుత్వానికి అవసరమే. అయితే,

రామచంద్రయ్య గారి లాంటి మేధావులు, అనుభవజ్ఞులు విమర్శలు చేసేటప్పుడు ఇప్పుడు రాష్ట్ర పరిస్థితి ఏ విధంగా ఉంది, ఏ పరిస్థితిలో మనం ఉన్నాం అనేది ఆలోచించాలి. ఈ ప్రభుత్వం వచ్చి 74 రోజులు కూడా కాలేదు. కనీసం ఆరు నెలల సమయాన్నైనా ఇచ్చి మాట్లాడితే ఆనందంగా ఉంటుంది తప్పించి మొదటినుండే ఏమి చేశారు? నిధులు ఎక్కడి నుండి తెస్తారని మాట్లాడడమనేది సమంజసంగా ఉంటుందా అని అడుగుతున్నాను. ఇప్పుడు మనకున్న పరిస్థితి ఏమిటి? లోటు బడ్జెట్‌లో ఉన్నాము. ఇబ్బందులలో ఉన్నాం. వాగ్దానం చేశాం కాబట్టి ఆ వాగ్దానాలను ఎలా నెరవేర్చాలనే విషయం మీద ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వం గాడి తప్పిందనే విషయం మనందరికి తెలుసు. కాంగ్రెస్ హయాంలోనే ప్రభుత్వం గాడి తప్పింది. చట్టాలు ఏమైనాయని అడుగుతున్నారు. చట్టాలు ఎక్కడున్నాయి? చట్టాలు చేసిన ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లు కూడా కాంగ్రెస్ హయాంలో జైలు పాలయ్యారు. చట్టాలు ఎక్కడున్నాయి? గాడి తప్పిన ప్రభుత్వం ఉంది. గాడిలో పెట్టడానికి ప్రయత్నంచేస్తున్నాం. మాకు ఆరు నెలలు సమయాన్ని ఇచ్చి అప్పుడు మాట్లాడమనేది పద్ధతి అని మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః రామచంద్రయ్య గారూ.. మంత్రి గారు చెప్పేదేమిటంటే.. caution is good.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, మంత్రి గారు చెప్పింది కరెక్టే.

సార్, మనం అనుకున్నంత బీద అరుపులు అరవాల్సిన అవసరం లేదు. కోటి ఎకరాల ఆయకట్టును, సీ పోర్టును, ఎయిర్‌పోర్టులను ఎవరూ తీసుకుపోలేదు. ఆంధ్రా ప్రాంతంలో ఉండే 13 జిల్లాలలో గల ఆసుపత్రులను ఎవరూ తీసుకెళ్ళలేదు. కాకపోతే, మనకు హైదరాబాదు ద్వారా మనకు రావలసిన ఆదాయం పోయింది. దాని వల్ల సుమారు రూ.15,000కోట్లు లోటు వచ్చింది. దానికి కేంద్ర ప్రభుత్వం రీయింబర్స్ చేస్తోంది. ఏ విధంగా దీనికి మీరు ఇబ్బందిపడుతున్నారు? ఇది ఏదో బీద అరుపులుగా, ఆ భావజాలంతో చేసేస్తున్నారు. ఏమీ లేదు, అంతా అయిపోయింది, కుర్చీలేదు, ఏం లేదని అంటున్నారు. ఏం సార్, ఇక్కడ బట్టలు తొడుక్కోకుండా, ఆకులు తొడుక్కుంటారా? ఎక్కడా తిండి తినడం లేదా, ఇళ్లు లేవా?

(అంతరాయం)

గౌరవ మంత్రివర్యులు అయన్న పాత్రుడు గారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. కొంత సమయాన్ని ఇవ్వాలన్నారు నిజమే. వృద్ధులకు ఇచ్చే వెయ్యి రూపాయల పెన్షన్‌ను అక్టోబర్, 2వ తేదీ నుండి ఇస్తామన్నారు. ఓ.కె. దానికి తొందరేమీ లేదు. కానీ, మాన్‌సూన్ వచ్చింది. వర్షాలు వస్తున్నాయి, రైతాంగం ఎదురు చూసే పరిస్థితి లేదు, దానిపైన ప్రముఖంగా నిర్ణయం తీసుకోమని అడుగుతున్నాము. మిగతా వాటి గురించి మిమ్మల్ని ఏమీ ఫోర్సు చేయడం లేదు. మాకు కూడా తెలుసు. ఆరు నెలలలో మిరాకిల్స్ జరుగుతాయని మేము ఏమీ అనుకోము. రైతాంగం ఇబ్బంది పడుతుంది. ఇంతవరకూ ఏమీ క్లారిటీ ఇవ్వలేదు, బ్యాంకులకు డైరెక్షన్ కూడా ఏమీ ఇవ్వలేదు. వాటి గురించి అడుగుతున్నాము కానీ, ఇంకా దేని గురించి మేము అడగడం లేదు. వారి ఇష్టం వచ్చినంత సమయం తీసుకోమనండి. ఎన్నికలకు ఇంకా నాలుగున్నర సంవత్సరాల సమయం ఉంది. అప్పటివరకు వాళ్ల ఇష్టారాజ్యంగా చేయమనండి.

(అంతరాయం)

2029 వరకూ మేము ఆడతాము, పాడతాము అని అంటున్నారు. అది ఏమీ కాదు. విజన్ 2020 ఏమైంది? అప్పుడు నేను అక్కడే ఉన్నాను కదా. మొదట్లోనే ప్రజలు దానిని రిజెక్ట్ చేశారు. అవన్నీ తెలుసు. మిగతా వాటిని తొందరగా ఇంప్లిమెంట్ చేయమని డిమాండ్ చేయడం అంత మంచి పద్ధతి కాదు. ఇప్పుడు ముఖ్యంగా కోరేది రైతులకు సంబంధించి ఆలోచించండి.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ఇంతమంది మంత్రులు నా ఒక్కడి మీదనే అటాక్ చేస్తుంటే ఎలా ?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, రామచంద్రయ్య గారు సబ్జెక్టు గురించి బాగా తెలిసినవారు. ఈ రాష్ట్రం చాలా చక్కగా ఉంది, పచ్చగా ఉంది అని అనడం మాత్రం చాలా అన్యాయం. కారణం ఏమిటంటే.. ఇప్పటికే రూ.16,000కోట్లు లోటు బడ్జెట్ ఉంది. మేము ఇచ్చిన హామీ ప్రకారం.. వృద్ధాప్య పింఛన్, వికలాంగులు, వితంతు పింఛనులు మొదలైనవి కలిపితే మరొక నాలుగు కోట్ల రూపాయలు అదనంగా వస్తోంది. అక్కడకి రూ.20,000కోట్లు అయింది. అలాగే, ఫీజు రీయింబర్స్ మెంటుకు మరొక మూడు కోట్ల రూపాయలు అవుతుంది. అక్కడికి రూ.23 వేల కోట్లు అయింది. రైతు ఋణమాఫీ రూ.35,000కోట్లు. అదేవిధంగా, డ్వాక్రా ఋణాలకు రూ.7,500కోట్లు, మొత్తం రూ.65,000కోట్లు. వారు చేసిన పాపాన్ని కూడా దాదాపు లక్ష కోట్లు మా నెత్తిమీద పెట్టినారు. ఈ రాష్ట్రం ఈ దుర్గతి పట్టడానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ దీని గురించి మాట్లాడడం కరెక్ట్ కాదు.

శ్రీ సి. రామచంద్రయ్య : బిజెపి లేకుండా ఉంటే ఈ విభజన వచ్చి ఉండేది కాదు. ఒక్కప్రక్క వాళ్లతో సంసారం చేస్తూ, అక్కడా, ఇక్కడా అధికారాన్ని పంచుకుంటున్నారు. మీరే లెటర్లు వ్రాసి, తెలంగాణలో రాష్ట్రంలో వాటిని చూపించి లెటర్ వ్రాసాం కాబట్టి తెలంగాణ రాష్ట్రం వచ్చిందని అంటున్నారు. అదే పాపం అయితే, దీనికి మీరు ఎంత కారణమో, మేము అంతే కారణం. అందులో పాపం అయితే, దానికి మీరూ కారణమే, మీరేమీ పతివ్రతలు కాదు.

(అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, ఆరు నూరైనా, నూరు ఆరైనా మేము ఇచ్చిన హామీ ప్రకారం ఋణమాఫీ చేసి తీరతాం. మిగతా వాటికి కొంత టైం పడుతుంది. సాధ్యమైనంత తొందరలోనే మేము చేసిన వాగ్దాలన్నింటిని నెరవేర్చడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, నేను మాట్లాడే దానికి మధ్యలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడండి. ఇక, 5వ సంతకం– ఎన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకం. దీనిని అమలు చేయడం ద్వారా ప్రభుత్వం మీద ఎటువంటి బర్డెన్ పడదు. ఇది కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ. నేను కూడా ఓఎన్‌జిసిని అడిగి కొంచెం డబ్బు తెచ్చుకున్నాను. తిరుపతిలో మెటర్నిటీ ఆసుపత్రిలో additional accommodation for pregnant women కొరకు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి రూ.2.25కోట్లను తెచ్చుకున్నాము. వారి లాభాల

నుండి కొంత సొమ్మును ఇస్తున్నారు. మీరు ఇందులో కార్పోరేట్ కంపెనీలను ఇన్‌వాల్వ్ చేస్తున్నారు. వారి మెడలు వంచి కొంచెం డబ్బులు వసూలు చేస్తున్నారు. అందుకు వారికి నేను ధన్యవాదాలు చెప్పుకుంటున్నాను. కానీ, దానికి ముఖ్యమంత్రి గారి సంతకం అవసరం లేదని చెపుతున్నాను.

(అంతరాయం)

ఇది కార్పొరేట్ల సోషల్ రెస్పాన్సిబులిటీ అయినప్పుడు ఇక్కడ ముఖ్యమంత్రికి, ఆయన సంతకానికి ఏం సంబంధమని నేను మీ ద్వారా అడుగుతున్నాను.

డా. పి. నారాయణ : అధ్యక్షా, వాళ్లకు విద్యుత్తులో కొంత సబ్సిడీ ఇస్తున్నాము.

శ్రీ బి. చంగల్ రాయుడు : వారికి వస్తున్న లాభాల నుండే ఇస్తున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ క్రింద వారు ఇస్తున్నారు. రామచంద్రయ్యగారు ఆడిటర్.

SRI C. RAMACHANDRIAH: Sir, under Companies Act, certain profits have to be spent for Social Responsibility. అంటే.. ఆ కంపెనీ చుట్టు ప్రక్కల ఉన్న ప్రాంతాలలో సోషల్ ఫారెస్ట్రీకి గానీ, త్రాగు నీరు మొదలైనవి పరిష్కరించినందుకు సంబంధిత కార్పోరేట్ కంపెనీలకు ఇన్‌కంటాక్స్‌లో మినహాయింపు ఇస్తూ, ఆ అమౌంట్‌కు పన్ను మినహాయింపు ఇచ్చారు. అంతేగానీ, it is no way related to State Government and CM's direction need not be implemented. ఇంప్లిమెంట్ చేయద్దని కాదు, ఆ వాతావరణం రాకూడదు అని అంటున్నాను. కానీ, ఒక పాలసీ విషయంలో ...

డా. పి. నారాయణ : అధ్యక్షా, ఇది పూర్తిగా ప్రైవేటు రంగం వైపు నుంచే కాదు దానిలో ప్రభుత్వ పథకాలు కూడా ఉన్నాయి.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఈ ఐదు సంతకాలలో అన్నీ policy initiatives తప్ప ఒక్క నయాపైసా జేబులోంచి తీసి అవతల పెట్టారా అనేది చెప్పమనండి.?

డా. పి. నారాయణ : అధ్యక్షా, ఈ పథకంలో షెడ్లు, నీటి సదుపాయాలు ప్రభుత్వమే ఇస్తోంది. విద్యుత్తులో కూడా రాబోయే ఐదు సంవత్సరాలలో సబ్సిడీ ఇస్తోంది.

మ.12.40

శ్రీ సి. రామచంద్రయ్య : మంత్రిగారు చాలా డేంజరస్ స్టేట్‌మెంట్ చేస్తున్నారు. Can we take it authentically? ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కు ఎవాల్వ్ చేయవలసిన పాలసీని సోషల్ రెస్పాన్సిబిలిటీకి లింక్ చేస్తున్నారు. బాగా ఆలోచించి స్టేట్‌మెంట్ చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి సంతకం అవసరం లేదని చెప్పడం నా ఉద్దేశ్యం. వీటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. అవసరమైతే ప్రభుత్వం ఆడిటర్స్‌ని కూడా కనుక్కుని ఏంచెబుతారో అది మాకు కూడా చెప్పవలసిందిగా కోరుతున్నాను. నేనేదో 5 సంతకాల

గురించి చెబుదామనుకుంటే – అది మాలోమాకు మనస్పర్థలు వచ్చేటట్లు ఉన్నది. దానిగురించి కాకుండా అసలు విషయానికి వస్తే, నేను గౌరవ మంత్రివర్యులు శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు గారు చెప్పినదానికి నేను నూరుశాతం ఏకీభవిస్తాను. వ్యక్తిగతంగా గానీ, పార్టీ పరంగా గానీ నేను చెప్పేదేమంటే – ఆరునెలలు వ్యవధి ఎందుకు 9 నెలలు సమయం తీసుకోండి. ఒక బిడ్డ పుట్టడానికి కూడా కనీసం 9 నెలలు సమయం పడుతుంది కదా! 9 నెలలు సమయం తీసుకుని ఇవన్నీ క్లియర్ చేయండి. 12 నెలలలో చేస్తామని ఇప్పుడు చెప్పండి. 2029కి పూర్తిచేస్తామని చెప్పండి. మేమేమన్నా వద్దన్నామా? గవర్నరు గారి ప్రసంగం అనేది authentic. రాష్ట్రప్రభుత్వం ఏం చేయబోతోందో వాటిని చదివి వినిపిస్తారు. అన్ని ప్రధాన దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుంది అని గవర్నరు ప్రసంగంలో అన్నారు. అధ్యక్షా, " గాలికిపోయే పేలపిండి కృష్ణార్పణం" అని అన్నట్లు గుళ్లో భోజనానికి – ప్రభుత్వానికి సంబంధం ఏమిటి? ఎవరో భక్తుడు డబ్బులు వేస్తాడు. ఎవరో దాత అన్నం పెడతారు అందుకు ప్రభుత్వ బాధ్యత ఏముంది ? రాష్ట్రప్రభుత్వం నుండి, ట్రెజరీనుండి గానీ ఒక్క రూపాయి గానీ వస్తే దానిని గవర్నరు గారి ప్రసంగంలో పొందుపరచాలి. రాష్ట్ర ప్రభుత్వ ట్రెజరీ నుండి వెళ్లే ప్రతి పైసా గురించిన వివరాలు గవర్నరుగారి ప్రసంగంలో ఉంటాయని నాకన్నా మీకే బాగా తెలుసు అధ్యక్షా. తిరుమల తిరుపతి దేవస్థానం వారే అన్నదానం చేస్తున్నారు. అందుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గానీ, భారతప్రభుత్వం గానీ రూపాయి ఇవ్వడం లేదు. కాణిపాకం, శ్రీశైలం తదితర ప్రముఖ దేవస్థానాలలో వారే అన్నదానం చేస్తున్నారు గానీ, ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వడం లేదు. కాబట్టి, ఇటువంటివి గవర్నరు ప్రసంగంలో రాకూడదని నేను కోరుతున్నాను. ఇటువంటివన్నీ ప్రభుత్వం వారు జీర్ణించుకోవాల్సిన అవసరం ఉందని నేను చెబుతున్నాను. కొన్ని నిజాలు చెప్పకపోతే ఉత్తరోత్తరా ఇటువంటివి జరుగుతూనే ఉంటాయి కాబట్టి నేను చెప్పవలసివస్తున్నది. 75రోజులు దాటిన పసిబిడ్డ వంటిది మన రాష్ట్రం. పసిబిడ్డలు అగ్గిపుల్లలు పట్టుకోకూడదని, ప్లగ్‌లో వేలుపెట్టకూడదని నేను హెచ్చరిస్తున్నాను. కాబట్టి పసిబిడ్డ అయినటువంటి ఈ రాష్ట్రానికి నేను చెప్పేమాటలను మా పార్టీ సలహాగా స్వీకరించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, బడ్జెట్ ప్రసంగం ఇంగ్లీష్ వెర్షన్‌ను ఒకసారి చూడమని కోరుతున్నాను. జలయజ్ఞం ధనయజ్ఞం అన్నారు. సరే, వాళ్లమీద చర్యలు తీసుకోండి. డబ్బులు తీసుకున్నవాళ్లను జైల్లో పెట్టండి, మక్కెలు విరిగేలా కొట్టండి, ఏ చట్టం అవసరమైతే దానిని ఉపయోగించుకోండి, ఏ సెక్షన్ కావాలంటే దానిని పెట్టండి, ఐఎఎస్‌లు సంతకం పెడితే వాళ్లేమన్నా దేవుళ్లా? తప్పులు చేయరా? ఎవరు తప్పు చేసినా వాళ్లు జైల్లో మగ్గవలసిందే. దానికి మేము ఎప్పుడూ మద్దతుగా ఉండము. 2004 నుండి ఇప్పటివరకూ మొత్తం 11లక్షల 878 ఎకరాల ఆయకట్టును క్రియేట్ చేయడం జరిగింది. But, it was mentioned in the Budget Speech 2014-15, Page No.40, at Para No.1, "From these projects 11.878 lakh acres of new ayacut was created and 3.00 lakh acres stabilized with an expenditure of Rs.19,378 Crore." రాష్ట్ర కాబినెట్ ఆమోదించి ప్రింట్ చేసిన బడ్జెట్ పుస్తకం ఇది. Annual Plan 2014-15, Volume – VII/1, Page No.33, at Para 4 of Economic Survey it was mentioned that "From 2004-05 to 2013-14, 19.696 lakh acres of new irrigation potential was created under Major and Medium irrigation projects. 3.036 lakh acres of stabilized ayacut under Major, Medium, Minor irrigation sources and APSIDC irrigation projects." ఈ పుస్తకం ప్రకారం 20 లక్షల ఎకరాలు వస్తున్నది, బడ్జెట్ పుస్తకం ప్రకారం 11 లక్షల ఎకరాలు వస్తున్నది. ఏది కరెక్ట్ అధ్యక్షా? ఈ పుస్తకాలలో ఏదో ఒకటి తప్పు అని చెప్పాలి కదా! అధ్యక్షా, ఈ పుస్తకాలు కూడా మాకు ఇవ్వలేదు. (పుస్తకాన్ని సభలో చూపించారు.) నిన్న సాయంత్రం నేను

తెచ్చుకుని రాత్రంతా కూర్చుని చదివాను. నేను ఎమ్‌బిబిఎస్ డాక్టర్ కావాలని కోరుకున్నాను. ఈ మాదిరిగా నేను చదువుకుంటే నేను డాక్టర్‌ని అయ్యేవాడినే. పోనీ, ఇప్పుడు చదవడానికేమైనా నాకు అనుమతి ఇస్తారేమో మంత్రిగారిని అడగాలి. నా బిడ్డలిద్దరూ డాక్టర్లే. నాకు కూడా వయోపరిమితికి సడలింపునిస్తే చదువుకుంటాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ప్రజల ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా మీరు డాక్టరు చదవవద్దులెండి.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, చెంగల్‌రాయుడుగారు చెప్పినదానికి నేను ఒక మాట చెబుతున్నాను. Subject to correction ఈ పుస్తకాలలో క్లారిటీ లేదు, కన్‌ఫ్యూజన్‌గా ఇచ్చారు. 11 lakh and odd acres from Major Irrigation and 3 lakh and odd acres from Minor Irrigation. Sir, I think the Government should give clarification in the matter. ఒక డాక్యుమెంట్‌లో ఒకరకంగా, మరో డాక్యుమెంట్‌లో మరో రకంగా ఇచ్చారు. ఈ డిఫరెన్స్ ఏమిటనేది గౌరవ సభ్యులు శ్రీ బి. చెంగల్‌రాయుడుగారు అడుగుతున్నారు. పాదయాత్ర చేసి ఒక చుక్క నీళ్లు ఇవ్వలేదు, ఒక ఎకరా ఆయకట్టు లేదన్న నాయకుడు తను సబ్మిట్‌చేసిన డాక్యుమెంట్స్‌లో మాత్రం 19 లక్షల ఎకరాల ఆయకట్టు ఇచ్చారని ఒప్పుకున్నారు. అంటే ఆయన చేసిన స్టేట్‌మెంట్స్‌లో ఎంత authenticity ఉన్నది అనేదానికి ఇది ఒక example.

శ్రీ బి. చెంగల్ రాయుడు: అధ్యక్షా, నేను తిరుపతిలో చదువుకున్నాను. చో రామస్వామి గారిని valedictory function లో మాట్లాడడానికి 1978లో ఆహ్వానించాను. అప్పుడు నేను Chairman of SGS Arts College and the President of entire TTD Colleges. ఆయన Changing Trends in Journalism మీద అద్భుతమైన ఉపన్యాసమిచ్చారు. ఆ సందర్భంలో వారు – వార్తను వార్తగా వ్రాయండి. ఎడిటోరియల్స్‌లో మీకు బుద్ధిపుట్టినట్లు వ్రాసుకోండి అని చెప్పారు. అలాగే, నిన్నటి పేపర్లో వార్తను వార్తగానే ఇచ్చారు. ఇప్పుడు నేను ఈ ప్రభుత్వానికి చెప్పేదేమంటే – నిజాలను ప్రింట్‌చేసే పుస్తకాలలో వ్రాయండి. లేదా తప్పు ఉంటే తప్పు అని చెప్పండి. మేము ఒప్పుకుంటాము. నేను ఎమ్.ఏ చదివేటప్పుడు శ్రీ నానా ఫాల్కీ గారిని పిలిచాము. Even rumours will lead to destruction, as a Criminal Advocate I am suggesting you not to go through the rumours.

మ.12.50

దానికి సంబంధించిన పుస్తకాలను కూడా మాకు సరఫరా చేయడం జరిగింది. ముంబాయిలో నేను లాయర్స్ కాన్ఫరెన్స్‌కు వెళ్లినపుడు శ్రీ ఎమ్.సి.చాగ్లాగారు చెప్పినటువంటి మాటలు, "We the Lawyers of India are the watchdogs of the Indian Constitution. We have to abid to the Indian Constitution. We have to protect the Laws, which are prevailing." తమిళనాడుకు చెందిన శ్రీ చోరామస్వామి, ఢిల్లీకి చెందిన శ్రీ నానా ఫాల్కేవాలా, ముంబాయికి చెందిన శ్రీ ఎమ్.సి.చాగ్లాగారి లాంటి మన భారతీయుల పేర్లనే నేను ప్రస్తావించడం జరిగింది. మిగతావారిలా నేను విదేశీయుల పేర్లను ప్రస్తావించలేదు. మహాత్మాగాంధీ, శ్రీ పూలేగారు, శ్రీ అలూరి సీతారామరాజుగారిని quote చేయమనండి.

గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు సంబంధించి పేజి నెంబర్ 3, Item No. 2, Column No. 4 లో రూ. 28,830.78 కోట్లు మనకు గ్రాంట్స్ ఇన్ ఎయిడ్‌గా ఇచ్చారు. కానీ, అది కేవలం రూ. 28 వేల కోట్లు గ్రాంట్స్ ఇన్ ఎయిడ్‌గా చూపించారు. దీనిలో నిజాలను నేను ఒప్పుకుంటున్నాను. కేంద్రప్రభుత్వ వాటా రూ. 16,838.77 కోట్లు. మనకు ఆ వాటా వస్తుంది. దానికేమీ అనుమానం లేదు. ట్యాక్స్ రెవెన్యూ రూ. 37,397.09 కోట్లు. గత సంవత్సరం కంటే ఈసారి ఎక్కువగానే చూపించారు. ఆ మొత్తం కూడా వస్తోంది. తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువగానే ట్యాక్స్ వస్తోంది. ట్యాక్సే రావడం లేదని ఎందుకు చెప్పుకోవడం? గౌరవ ప్రతిపక్షనాయకులు శ్రీ సి. రామచంద్రయ్యగారు ఇంతకుముందు చెప్పిన విషయాలు కూడా వాస్తవమే. నేను కడప జిల్లావాసిని అయినా హైదరాబాదులో వ్యాట్ ట్యాక్సును చెల్లించినపుడు ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా హైదరాబాదుకు వెళ్లేది. ప్రస్తుతం మేము ఎ.పి.మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు 5 శాతం వ్యాట్ ట్యాక్సును చెల్లిస్తున్నాము. ఆ ట్యాక్సు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అక్కౌంట్‌లోకి వస్తుంది. కాబట్టి వారు చెప్పిన దానికంటే ఇంకా పెరిగే అవకాశం ఉందని శ్రీ చంద్రబాబునాయుడు గారు చెప్పిన విషయాన్ని నేను తమరి ద్వారా గుర్తుచేస్తున్నాను.

నాన్ ట్యాక్స్ రెవెన్యూ మినరల్ సోర్స్‌లో వచ్చేది. మినరల్ సోర్సుల ద్వారా మనకు దాదాపు రూ. 15 వేల కోట్లు ఆదాయం రావడానికి అవకాశముంది. వారు దీనిని తక్కువగానే చూపించారు. ఎందుకంటే, దాదాపు గత నాలుగు నెలలుగా ఓబులవారి పల్లె బెరైట్స్ లాంటివి పనిచేయకుండా ఉన్నాయి. అడవిలో ఉన్న ఉత్పత్తులు కూడా కనపడకుండా పోయాయి. ఈ విషయాలన్నీ సభ దృష్టికి ఎందుకు తీసుకువస్తున్నానంటే, గత సంవత్సరం వరకూ మహాత్మాగాంధీ ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. పథకం ఉండేది. ఆ పథకానికి రాష్ట్రం నుంచి కేవలం 10 శాతం మాత్రమే కేటాయిస్తాము. కేంద్రం నుంచి మిగిలిన 90 శాతం నిధులు డైరక్టుగా అక్కౌంట్‌లోకి వస్తాయి. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి గారు ఒక ప్రకటన చేసి ప్రభుత్వ ఆదేశాలను జారీచేయడం జరిగింది. ఆయన ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవంతో చేశారని నేను భావిస్తున్నాను. Whatever the single pie it may be, it should go to the exchequer of the State Governments. అని చెప్పడం వల్ల ఆ నిధులు వస్తున్నాయి. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే ఆ నిధులు కూడా రాష్ట్రం లాభం క్రింద చూపించుకుంటే ఎలా? సర్వశిక్ష అభియాన్, మాధ్యమిక శిక్ష అభియాన్, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. లాంటి కేంద్ర నిధులు వస్తుంటే మన ఆదాయంగా చూపిస్తున్నారు. రాయలసీమ భాషలో హక్కు లేకుండా ఊరికే వచ్చే దానిని 'తిరుపం' అని అంటారు. తిరుపంగా వచ్చేదానిని కూడా మన లాభాలుగా చూపించారు. ఇంత అన్యాయమా?

శ్రీ కె.ఇ.క్రిష్ణమూర్తి: (మైకు లేకుండా) మేము తీసుకుంటే మీకెందుకు బాధ అని అంటున్నాను.

SRI B. CHANGAL RAYUDU: We the Legislators are responsible for the betterment of our State. It is not a Treasury Bench. It is also the role of the Opposition Party. ఈ ప్రాపర్టీ మీ ఒక్కరిదే కాదు, మాది కూడా. విడిపోయిన ఆంధ్రులను రక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది. ఎక్కడెక్కడ నిధులున్నాయో మాకంటే మీకు బాగా తెలుసు. మీకు కావలసిన పూర్తి సహకారాన్ని మేము తప్పకుండా అందిస్తామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మా ఊరిలో ఒక సామాన్య రైతుకు ఒక్కటే కూతురు ఉంది. ఒకాయన వస్తే తన బిడ్డను అతనికిచ్చి పెళ్లిచేస్తానని ఆ రైతు చెప్పాడు. నేనేమీ ఇచ్చుకోలేను గానీ, మహా అయితే 2 కేజీల బంగారం పెడతానని అతనితో ఆ రైతు చెప్పాడు. అవతలివాడు ఈ సామాన్య రైతుకు ఇంత శక్తి ఎలా వచ్చిందని అనుకోకుండా 2 కేజీల బంగారం వస్తుందని పెళ్లిఖర్చులన్నీ తానే భరించి ఆ సామాన్యరైతు బిడ్డను పెళ్లి చేసుకున్నాడు. సామాన్య రైతు కుటుంబానికి కట్టుబట్టలు కూడా వారే తెచ్చి పెళ్లిని చాలా ఘనంగా చేశారు. ఆరు నెలల తర్వాత రాయుడు డబ్బు కడదామని బంగారాన్ని తాకట్టు పెట్టడానికి వెళితే ఆ బంగారం రోల్డ్‌గోల్డ్ అని తేలింది. రోల్డ్‌గోల్డ్ బంగారాన్ని ఎవరైనా బ్యాంకులో పెట్టుకుంటారా? రాష్ట్ర పరిస్థితి విషయంలో కూడా మీరు బంగారం లాంటి పనిచేయాలి కానీ, రోల్డ్‌గోల్డ్ పని మాత్రం చేయవద్దని సభాముఖంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, తమరు అవకాశమిస్తే కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం, బడి, బాట, బోరు, బల్బు, బస్సు, బడి పంతులు గురించిన అన్ని విషయాలు సభలో మాట్లాడాలని నాకు ఉన్నది. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. వారి ద్వారా మేము నేర్చుకుంటాము, మా ద్వారా వారు నేర్చుకుంటారు, అందరూ కలసి ఆంధ్రులకు ఉపయోగపడదాము.

మెడికల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విషయానికి వస్తే, పేజీ. నెంబర్ 31, సీరియల్ నెంబర్ 91లో కేంద్రం వాటాతో కలిపి మొత్తం కేటాయింపు ప్రయివేటు ఆసుపత్రులలో కూడా ట్రీట్‌మెంట్ తీసుకోవడానికి రూ.4,388 కోట్లు. కేంద్ర బడ్జెటులో 2 శాతం నిధులను వైద్యరంగానికి, 2 శాతం నిధులు విద్యా రంగానికి ఇవ్వాలని మేము మా విద్యార్థి దశలో గోడలమీద వ్రాసేవాళ్లం. అప్పటిలా కాకుండా ఈనాడు ఆయా రంగాలకు మంచిగానే నిధులున్నాయి. బడ్జెట్‌లో కేటాయించిన రూ. 4 వేల కోట్లు ఏ ఎక్విప్‌మెంట్‌ను కొనడానికి ఉపయోగిస్తారో మీరే చెప్పండి.

మ.1.00

శ్రీ బి. చంగల్‌రాయుడు : ఈ నాలుగు వేల కోట్లతో ఏ పరికరం కొనుగోలు చేయవచ్చో మీరే చెప్పండి. ఒక క్యాన్సర్ డయాగ్నిస్టిక్ పరికరాన్ని కొనుగోలు చేయడానికి రూ.25 కోట్లు అవసరమవుతుంది. ఏ హాస్పిటల్ గురించి మీరు ఖర్చు చేస్తారు? ఎక్కడ కూడా ప్రైవేటు హాస్పిటల్స్‌పై పెత్తనం గురించి మాట్లాడలేదు. డయాగ్నిటిక్ సెంటర్స్ అన్నింటికీ ఏటియం కార్డులు పెట్టిన విధంగా పెట్టండి. వారు చాలా వసూలు చేస్తున్నారు. చెయ్యి పట్టుకుంటే రూ.500, చెవి పట్టుకుంటే రూ.750, వేలు పట్టుకుంటే రూ.250, పన్ను తీయించుకుంటే రూ.5000, పన్ను కట్టిచ్చుకుంటే రూ.15000. మనకు రీయింబర్స్‌మెంట్ వస్తుందంటే హాస్పిటల్‌కు వెళ్లి పన్ను కట్టించుకున్నాను. వాళ్లు ఒక రాత్రి గడిస్తేనే రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుంది, ఓపి అయితే వర్తించదని చెప్పారు. వారిచ్చే రీయింబర్స్‌మెంట్ కోసం నేను అవసరం లేకున్నా అక్కడ ఉండాలా? కనుక ప్రైవేటు హాస్పిటల్స్ జనాన్ని దోచేస్తున్నాయి, వాటిపైన మీరు నిఘా పెట్టాలి. అధ్యక్షా, నేను ఇంకొక మాట కూడా మీకు చెప్పాలి. నేను తిరుపతిలో చదువుకునే రోజుల్లో ట్యాక్సీ, ఆటో అసోషియేషన్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నాను. అప్పుడు గర్భిణీ స్త్రీలను ఉచితంగా హాస్పిటల్స్‌కు తీసుకువెళ్లే వాళ్లం. ఇప్పుడైతే 108లో రోగులను ప్రైవేటు హాస్పిటల్స్‌కు తీసుకువెళితే రూ.1000 హాస్పిటల్ వారు ఇస్తున్నారు, కనుక వారు ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకుపోవడం లేదు. కనుక ప్రైవేటు

హాస్పిటల్స్‌పై నిఘా పెట్టడానికి విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో, ప్రావీణ్యం కలిగిన డాక్టర్లతో ఒక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చి కేవలం 72 రోజులైనది. సభ్యులు కాంగ్రెస్ జమానాలో జరిగిన సంఘటనలను వివరిస్తున్నారు.

శ్రీ బి. చంగల్‌రాయుడుః బడ్జెట్‌లో మీరు చెప్పిన దానినే నేను వివరిస్తున్నాను.

(అంతరాయం)

(ఆ సందర్భంలో అధికారపక్ష సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణి తమ స్థానంలో నిలబడి, వారు చేసిన పాపం తమపై రుద్దరాదని, ఎన్నికల ప్రచారంలో 108 గురించి వారు గొప్పగా ప్రచారం చేసుకున్నారు, జుయ్, జుయ్ అంటూ వస్తుందని గొప్పగా చెప్పారు, కాబట్టి దానికి తమరే బాధ్యులని సభ్యులు శ్రీ బి. చెంగల్‌రాయుడు గారిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.)

శ్రీ వెంకట సతీష్ కుమార్‌రెడ్డి సింగారెడ్డిః అధ్యక్షా, మీ అనుమతితో ఒక్క నిమిషం మాట్లాడదలచుకున్నాను. మా మంత్రులు, సభ్యులు అంతా ఓపికగా వింటున్నామని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన వైఫల్యాలను గురించి వివరిస్తూ పోతున్నారు. వాటన్నిటినీ సరిదిద్ది ప్రజలకు మేలు చేసే విధంగా ఈ ప్రభుత్వం ఉంటుందని మీద్వారా సభ్యులకు నేను గుర్తుచేస్తున్నాను.

శ్రీ బి. చంగల్‌రాయుడు ః అధ్యక్షా, మేము కొన్ని పొరపాట్లు చేశాం కాబట్టి ఇక్కడి వచ్చాం, తమరు కూడా అలా పొరపాట్లు చేయొద్దనండీ. తిరుపతిలో ఒక బ్లడ్ క్యాంప్ జరిగింది, అక్కడ ఉన్న బాలికలంతా రక్తం ఇచ్చారు, ఒక నాయకుడు తన పి.ఏ.ని పంపించి ఒక బ్లడ్ గ్రూపు రక్తం కావాలని చెపితే అందులో 120 మంది బాలికల బ్లడ్ గ్రూపును గుర్తించారు, అంతా అయిన తరువాత డాక్టరుగారు బాలికల రక్తం పనికిరాదని చెప్పారు. కనుక డయాగ్నస్టిక్ సెంటర్లను ప్రభుత్వం పర్యవేక్షించాలి. ఎక్స్‌రేఫిల్మ్ రూ.7, రక్తపరీక్ష, యూరిన్ పరీక్షలకు రూ.10 అవుతుంది. అటువంటిది రూ.350 నుండి రూ.380 వరకూ వసూలు చేస్తున్నారు. కనుక వీటిపై నిఘాపెడితే మీకే మంచి పేరు వస్తుంది, రెండవది ప్రజాసేవ చేయడానికి మంచి అవకాశం దొరుకుతుంది. చంద్రబాబునాయుడుగారు మానవసేవ, మాధవసేవ చేసుకోవడానికి భారతీయ జనతా పార్టీకి రెండు పోర్ట్‌ఫోలియోలిచ్చారు. వారివురినీ మానవసేవ, మాధవసేవ చేయాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను. చివరిగా విజిలెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయవలసిందిగా నేను కోరుకుంటున్నాను.

ఆపరేషన్ అయిన తరువాత వచ్చిన డస్ట్ అంతా మునిసిపల్ కుండీలలో వేస్తున్నారు. దానివల్ల హాస్పిటల్ చుట్టుప్రక్కల ఉన్న వారందరికీ జబ్బులొస్తున్నాయి. కనుక వాటికోసం ప్రత్యేకంగా డంప్‌యార్డులను ఏర్పాటు చేసే అందులో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుకుంటున్నాను.

అధ్యక్షా విద్యాశాఖకు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొదటిసారిగా బడ్జెట్ కేటాయింపులు బాగా జరిగాయి. I have to appreciate the Government. రూ.15882 కోట్లు కేటాయించారు, ఇది చాలా మంచిది. ఈ రాష్ట్రంలో ఉన్న నిరక్ష్యరాస్యతను నిర్మాలించి, మేధావులను తయారు చేయడానికి ఖర్చుపెడుతున్నందుకు సంతోషం. ఈ బడ్జెట్‌లో సర్వశిక్షా అభయాన్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలకు, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్‌కు ఖర్చుపెడితే బాగుంటుంది.

MR.CHAIRMAN : Please conclude.

శ్రీ బి. చంగల్‌రాయుడుః అధ్యక్షా, నేను ఎక్కువ లోతుకు వెళ్లను. ఇంటర్మీడియట్ విద్యలో, ఇంటర్మీడియట్ చదివే విద్యార్థుల సంఖ్య 4.83 మంది ఉంటే, అందులో ప్రభుత్వ కళాశాలల్లో చదివేవారు 1.23 లక్షమంది, ఎయిడెడ్ పాఠశాలల్లో 36000 మంది ఉన్నారు. దీనికి సంబంధించి ఒక పాలసీని తీసుకు వస్తే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. విద్యార్థులకు ఫీజుల బాధ లేకుండాపోతుంది. రాజీవ్ నాలెడ్జ్ యూనివర్సిటీలో ట్రిపుల్ ఐటి క్రింద పెట్టిన పాలసీని తీసుకురాగలిగితే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 70 శాతం సీట్లు, ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 15 శాతం సీట్లు, కార్పొరేటు కళాశాలల్లో చదవుకుంటున్న విద్యార్థులకు 15 శాతం సీట్లు కేటాయించగలిగినట్లయితే, తప్పనిసరిగా మన ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో ఎక్కువ మంది చదవుకునేందుకు అవకాశం ఉంటుంది. తద్వారా ఎక్కువ మేథో సంపద పెరిగే అవకాశం ఉంటుంది. అధ్యక్షా, ప్రస్తుతం మెడికల్ కళాశాలల్లో 1 నుండి 5 ½ లోపు ర్యాంకు వచ్చిన వారు 35 శాతం ఫెయిల్ అయ్యారు. ఇంజనీరింగులో కూడా అదే పరిస్థితి ఉంది. వారు మార్కెట్‌కు వెళ్లి కూరగాయలను కూడా తెచ్చుకోలేరు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నాను కాబట్టి నిర్భయంగా మాట్లాడుతున్నాను. ఎంసెట్‌ను రద్దు చేసి ట్రిపుల్ ఐటి విధానాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. రోటీ, కపడా ఔర్ మఖాన్ అనేది పాత రోజుల్లో మాట, ఫుడ్, బెడ్ అండ్ డ్రెస్ అనేది ప్రస్తుతం మాట. ఎన్నికల మేనిఫెస్టోలో నాలుగు గదులతో కూడిన ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు.

(ఆ సందర్భంలోశ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి అలా చెప్పింది కేసిఆర్ అని వ్యాఖ్యానించారు)

మ.1.10

SRI B. CHANGAL RAYUDU: "Saturation thy name is Congress" అని చెప్పి పూర్తిగా ఘనత కాంగ్రెస్ పార్టీదే.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి ః అధ్యక్షా, రెండు రూములకొరకు హౌసింగ్‌కు ఇస్తే కోట్ల రూపాయలను ఖర్చుచేశారు. ఇంక నాలుగైదు రూములు ఇస్తే ఎలా ఉంటుందనేది ఆలోచించండి. మేమైతే దానిగురించి మాట్లాడడంలేదు. మేము ఆలోచన చేస్తున్నాము. తప్పనిసరిగా పేదవారికి మంచి చేస్తాము.

శ్రీ బి.చంగల్‌రాయుడు ః అధ్యక్షా, కృష్ణమూర్తిగారంటే చాలా గౌరవము. "పూరింట్లో ఉండేవాళ్ళు ఇంట్లో ఎలుక ఉందని ఇల్లు తగలబెట్టుకుంటారా" అని పల్లెలో ఒక సామెత ఉంది. ఎవరో మోసం చేశారు, ద్రోహం చేశారంటే వాళ్ళని జైలులో పెట్టండి.

(అంతరాయం)

శ్రీమతి పి.శమంతకమణి ః ఎంతమందిని జైలులో పెడతారు.

శ్రీ బి.చంగల్‌రాయుడు : ప్రభుత్వ సొత్తును, బీదవారి సొత్తును రక్తం రూపంలో పీల్చినటువంటి జలగలు ఎవరుంటే వాళ్ళని పెట్టండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : నువ్వు కూర్చోమ్మా.

శ్రీమతి పి.శమంతకమణి : ఆయన అన్నీ అనచ్చు. మేము మాట్లాడకూడదా?

(అంతరాయం)

శ్రీ ఎం.వి.యస్ శర్మ : ఐదేళ్ళు పరిపాలించాలి. మీకు రెండు నెలలకే ఓపిక అయిపోతే ఎలాగండి? అయిదేళ్ళు వినాలి మీరు.

(అంతరాయం)

శ్రీమతి పి.శమంతకమణి : పదేళ్ళు ఓపిగ్గా విన్నాము మేము.

(అంతరాయం)

శ్రీ బి.చెంగల్‌రాయుడు : పేజి నెంబర్ 22 చూడండి.

శ్రీ సి.రామచంద్రయ్య : అయిదు నెలలకే వెళ్ళిపోతామంటే ఎలా?

(అంతరాయం)

SRI B.CHANGAL RAYUDU: It is mentioned in the Budget Speech that five lakh houses are incomplete, seven lakh houses are to be sanctioned. రాజీవ్ ఆవాస్ యోజన కింద బడ్జెట్‌లో 25000 ఇళ్ళకుగాను రు.808 కోట్లు మాత్రమే కేటాయించారు. ఒక చిన్న సంఘటన చెప్తాను. నా చిన్నతనంలో చంద్రగిరిలో కోడెనాగు అనే సినిమా షూటింగ్ జరిగింది. ఆ సినిమాలో శోభన్‌బాబుగారితో అల్లూరి రామలింగయ్యగారు "ఒక రూపాయి ఇచ్చి నువ్వు బిరియాని తిని వచ్చేటప్పుడు నాకు కిళ్ళీ పట్టుకురారా" అన్నారు. ఆ విధంగా మీరు రు.800 కోట్లు ఇచ్చి రు.10,000 కోట్లకు ఇక్కడ ఖర్చు చూపించారు. ఎలా చేస్తారు? రాజీవ్ ఆవాసయోజన కింద కేంద్ర ఇస్తున్న సహాయాన్ని తీసుకోండి.

(అంతరాయం)

ల్యాండ్ అక్విజిషన్ పాలసీ ఉండాలి. జాగా ఉన్న వాళ్ళకు ఇళ్ళు ఇస్తారు. ఒకవేళ జాగామీద ఏదైనా లిటిగేషన్ ఉంటే మీ పలుకుబడి ఉపయోగించి ఇల్లు ఇస్తారు. No site, no building is called III Phase Indiramma i.e., third category. వాళ్ళందరి గురించి ఏం చేస్తున్నారు? వాళ్ళ గురించి కూడా కొంచెం ఆలోచన చేయమని చెప్తున్నాను. ఎలక్షన్ మేనిఫెస్టో గురించి మరొకసారి గుర్తు చేస్తున్నాను. నాలుగు గదుల ఇల్లు ఇస్తామని అన్నారు. ఇస్తే మీకే మంచిది. ఇవ్వకపోతే మీకే చెడ్డది.

రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రజల యావరేజ్ అప్పు రు.22,500. కేంద్రం అప్పు రు.12,500. మొత్తం కలిపి రు.35,000 ఒక్కొక్క సగటు మనిషి బాకీ పడి ఉన్నారు. పన్నులేనిదే బడ్జెట్ ఎక్కడి నుంచి వస్తుంది? ఈ రాష్ట్రంలో పుట్టిన ప్రతి ఒక వ్యక్తి రు.22,500 పన్ను కట్టాలి. సాధారణంగా బీదవాడే పన్నులు ఎక్కువగా కడతారు. నిద్రలేస్తూనే రిక్షావాళ్ళు, ఆటోవాళ్ళు రెండు

కప్పులు టీ తాగందే బయటికి పోలేరు. టీ తాగాలంటే టీ పొడికి, ప్యాకెట్ పాలకు పన్ను కట్టాలి. అంటే ఎక్కువ వినియోగించేది బీదవాళ్ళే. పది కేజీల బియ్యము, ఒక లీటరు నూనె ఒక నెలంతా మనకు సరిపోతే బీదవారికి ఇంకా ఎక్కువ అవసరమవుతుంది. అలాగే బీదవారికి భారతదేశంలో తయారైన మద్యాన్ని తీసుకుంటే దానికి పన్నుంటుంది. అదే కుబేరుడు తీసుకునే విదేశీ మద్యానికి పన్ను లేదు. స్టాండింగ్ కమిటీలు ఉన్నప్పుడు కొంచెం ఎక్కువ నాలెడ్జ్‌ను వీటిమీద కాన్సంట్రేట్ చేయడం వల్ల ఈ సమాచారమంతా తెలిసింది. Lowest taxed item in the world is imported wine. డ్యూటీ ఫ్రీ అని ఎయిర్‌పోర్ట్‌లో రాసి ఉంటుంది.

శ్రీ వెంకట సతీష్‌కుమార్‌రెడ్డి సింగారెడ్డి : మన రాష్ట్ర సేల్స్‌ట్యాక్స్‌కు డ్యూటీకి ఏమి సంబంధం?

శ్రీ బి.చంగల్‌రాయుడు : ఇక్కడ అమ్ముతున్నారు కాబట్టి సేల్స్‌ట్యాక్స్ వస్తుంది. ధనికులు త్రాగే మద్యానికి పన్నులేదు. బీదవాళ్ళు తాగే మద్యానికేమో పన్ను వసూలు చేస్తున్నారు. అంటే బీదవాళ్ళేమో ఎక్కువ పన్నులు కడుతుంటే, ధనికులు తక్కువ పన్ను కడుతున్నారు. అలాగే డీజల్‌కు 33 శాతం, పెట్రోలుకు 28 శాతం పన్ను వసూలు చేస్తున్నారు. సెల్‌ఫోనుకు సర్వీస్ ఛార్జెస్, యూసేజ్ ఛార్జెస్ మామూలే. విద్య విషయానికి వస్తే ఇంక చెప్పక్కర్లేదు. ఇవన్నీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వెళ్ళి మళ్ళీ మనకు వస్తున్నాయి. పాస్‌పోర్టుకు కానీ, బ్యాంక్ అకౌంట్‌కు కానీ, ప్యాన్ కార్డుకు కానీ, డ్రైవింగ్ లైసెన్స్ కానీ, టూవీలర్ లైసెన్స్‌కు కానీ పోలీసు ఛార్జెస్ వేస్తారు. ఎక్కడైనా లైసెన్స్ లేకుండా కనబడితే ఫైన్ వేయడం హైదరాబాద్‌లో ఎక్కువైపోయాయి. రూపాయి రాక, రూపాయిపోక గురించి ఒక్కమాట మాట్లాడిన తరువాత గురజాడగారు బడ్జెట్‌మీద రాసిన పద్యాన్ని చెప్పి శెలవు తీసుకుంటాను. ఉద్యోగస్థుల జీతాలకు రు.30,000 కోట్లు, ఉద్యోగస్థుల పెన్షన్‌కు రు.10,000 కోట్లు, ఇంట్రెస్ట్ ఆన్ లోన్స్ రు.10,000 కోట్లు, లోన్ రీపేమెంట్ రు.5,750 కోట్లు, నేషనల్ సెక్యూరిటీ లోన్ రు.750 కోట్లు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ రు.12,000 కోట్లు, సబ్సిడీలు రు.5,500 కోట్లుగా చూపించారు. వచ్చే ఆదాయం తక్కువగా ఉంది. ఈ ఫిగర్స్ చూపించి రాష్ట్ర పరిస్థితి ఈ విధంగా ఉందని చెప్పడంలో తప్పులేదు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : ముందు పద్యం చదవమనండి.

శ్రీ బి.చంగల్‌రాయుడు : గురజాడగారి పద్యం చెప్తున్నాను.

"అన్నిదేశాల కమ్మవలెనోయి – దేశ సరుకులు నమ్మవలెనోయి
డబ్బుతేలేనట్టి నరులకు కీర్తిసంపదలబ్బవోయి"

ఇక్కడ ప్రొడక్షన్ చేసి దేశ విదేశాలలో మన సరుకులనమ్మి రాష్ట్ర సౌభాగ్యానికి నిలబడండని గురజాడ అప్పారావుగారు ఈ పద్యంద్వారా చెప్పారు. ఆయనకు సెల్యూట్ సార్.

"పాడిపంటలు పొంగిపొర్లే – దారిలో నీవు పాటుపడవోయి
తిండిగలిగితే కండకలదోయి – కండగలవాడేను మనిషోయి"

పాడిపంటలు ఈ దేశాన్ని ఆర్థికంగా నిలబెడుతోంది. మనం ఈ రోజు చేపలు, గ్రుడ్ల ఉత్పత్తిలో ప్రథమస్థానంలో ఉంటే, పాల ఉత్పత్తిలో నాల్గవ స్థానంలో ఉన్నాము. కాబట్టి వ్యవసాయం మీద దృష్టి పెట్టి వాటికొరకు పాటుపడమని గురజాడగారు చెప్పారు.

01.20 PM

మిస్టర్ ఛైర్మన్: పంట సాగు దేవుడెరుగు, నోరు ఉన్న వాడికే బలం.

శ్రీ బి. చంగ్రాయుడు: నోరున్న వాళ్లకేముంటుంది సార్ దాహముంటుంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిపుష్టిని పెంచుకునేందుకు కూడా వాళ్లకి (ప్రభుత్వానికి) సలహాలివ్వాల్సిన అవసరముంది. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా డిక్లేర్ చేయడం జరిగింది. దాని కోసం ఇప్పటి వరకు రూ.5,500 కోట్లు ఖర్చుపెట్టారు. ఈ రోజున్న ఎస్కలేటెడ్ రేట్స్ ప్రకారం సుమారు ఏడున్నర నుండి ఎనిమిదిన్నర వేల కోట్లు ఉండొచ్చు. దాన్ని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దృష్టికి తీసుకువెళ్లి ఆ మొత్తాన్ని వెనక్కు తీసుకువచ్చే ప్రయత్నం మిమ్మల్ని చేయమని కోరుతున్నాను. నేను ఈ అంశంపై క్వశ్చన్ కూడా ఒకటి ఇచ్చాను. అదింకా అడ్మిట్ కాలేదు. దాదాపు నెలన్నరపైన అవుతోంది. అక్రమ రవాణా అవుతూ పట్టుబడ్డ ఎర్రచందనాన్ని ఆక్షన్ వేసి గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 క్రింద అమ్మగలిగితే, ఇమ్మీడియట్‌గా మీకు ఏడున్నర నుండి పది వేల కోట్ల మేరకు ఆదాయం వస్తుంది. అడవుల్లో ఉన్నటువంటి ఎర్రచందనాన్ని తక్షణం మనమే నరికించి వాటిని కూడా అమ్మగలిగితే దాదాపు రూ.2 లక్షల కోట్ల మేర ఆదాయం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అందుతుంది. ఇదంతా మేమేదో ఖర్చు పెట్టడానికి చెప్పడం లేదు. మీకు సలహాగా చెబుతున్నాము.

అధ్యక్షా, ఈ మధ్య ఒక సంఘటన జరిగింది. శ్రీకాళహస్తి డిపోలో సీజ్డ్ మెటీరియల్‌ని, సీజ్డ్ వెహికల్‌లో వేసుకుని స్మగ్లర్లు వెళ్లిపోయారు. మా ఊరు చిట్వేల్‌లో కూడా అదే విధంగా జరిగింది. అందువల్ల, ఇమ్మీడియట్‌గా మీరు యాక్షన్ తీసుకోకుండా, మేమేదో అడవుల్లో కట్టుదిట్టం చేశామని అనుకుంటే మాత్రం ఇక్కడున్నటువంటి రెడ్ శాండల్‌ని అదే వెహికల్‌లోనే వేసుకుని పోతారు.

మా ఊర్లో ఒక చిన్న సామెత ఉంది. అదేమంటే – ఒకాయన కల్లు అంగడి పెట్టుకుని ఉన్నాడు. అక్కడే ఒడ్లు ఆరబోసుకుని ఉన్నాడు. ఒకతను ఆ ఒడ్లు తీసుకుని పోయి, ఆ అంగడిలో పోసి, కల్లు తాగి బయటకు వచ్చాడు. బయటకు వచ్చి గళ్ల ఊసాడు. ఏమిరా గళ్ల ఊస్తున్నావు అని మరొకతననంటే – ఆయన ఒడ్లు, ఆయన కల్లం, వాడి కల్లు, వాడి గుడిసె పుచుక్.. పుచుక్.. అని ఊసాడు. అట్లా అయిపోతుంది అధ్యక్షా.

శ్రీమతి పి.శమంతకమణి: అర్థం కాలేదండీ.

శ్రీ బి. చంగ్రాయుడు: అమ్మా .. మహిళలున్నారు కాబట్టే ఆ భాష ఉపయోగించలేదు. లేకపోతే ఇది వేరేది. కావాలంటే బయట చెబుతాను.

అధ్యక్షా, ఇక రాజధాని విషయం. ఈ పునర్విభజన చట్టంలో ఒక ప్రొవిజన్ పెట్టారు. డీ-ఫారెస్టేషన్ క్రింద లక్ష ఎకరాల వరకు ఫారెస్టు భూమిని తీసుకోవచ్చని అన్నారు. ఏ ఊర్లోనైనా సరే, లక్ష ఎకరాలను మీరు తీసుకోండి. డీ-ఫారెస్టేషన్ క్రింద ఫారెస్ట్ ల్యాండ్‌ని తీసుకుని, అందులో పది వేల ఎకరాల్లో ముచ్చటగా మంచి ప్రభుత్వ భవనాలు కట్టండి. మిగిలిన 90,000 ఎకరాల్లో మంచి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్లు, కార్పోరేట్ ఆఫీసులు, హైటెక్ సిటీలు, హంగామాలు, 120 కి.మీ. నుండి 180 కి.మీ. బైపాసు రోడ్లు అన్నీ వస్తాయి. ల్యాండ్ అక్విజిషన్ మీద మీరు డబ్బు ఖర్చు పెట్టకండి. రాజధాని నిర్మాణానికి మా వంతు కృషి చేస్తామని తెలియజేస్తున్నాను. ఇప్పటివరకు రాజధాని నిర్మాణానికి చందాలిచ్చిన వారికి రెండు చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ఒక్క సెంటు భూమి కోసం కూడా మీరు ల్యాండ్ అక్విజిషన్ జోలికి వెళ్ల కూడదని మిమ్మల్ని కోరుతున్నాను. రాజధానికి కావాల్సిన నిధులు అందులోనే చేకూర్చుకోవచ్చు.

ఉదాహరణకు తిరుపతి నుండి కోడూరు దాకా లక్ష ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మదనపల్లి దగ్గర 67 వేల ఎకరాలుంది. కర్నూలుకు–ప్రకాశం మధ్య లక్ష ఎకరాలుంది. కృష్ణా జిల్లాలో యాభై వేల ఎకరాల ఎండోమెంట్స్ భూమి ఉందని మన పాలడుగు వెంకట్రావు గారు చెబుతుంటారు. కర్నూలు దగ్గర 30,000 ఎకరాల భూమి ఉందని మన ఉప ముఖ్యమంత్రి గారే చెప్పారు. ఆ రోజున కర్నూలును రాజధానిగా పెట్టారు. నేను ఫలానా చోటనే అని చెప్పడం లేదు. ఇంకా ఎక్కడున్నా సరే మనం రాజధానికి సైకిల్లో పోము. రాజధానికి వెళ్లే వాళ్ల సంఖ్య .1% ఉంటుంది. రాజధాని రాష్ట్రానికి నడిబొడ్డున ఉండాలని మీరు గాని, ప్రభుత్వం గాని అనుకుంటున్నారేమో! నిజంగా మీరు మేనేజ్ చేయగలిగితే శ్రీకాకుళం వాళ్లు స్టీమర్‌లో వచ్చి నాయుడు పేటలో దిగగలుగుతారు. స్టీమర్ ప్రయాణం చీపెస్ట్, నీటి ప్రయాణం చీపెస్ట్, రైలు కన్నా నాలుగు రెట్లు తగ్గుతుందని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. దానివల్ల పొల్యూషన్ లేదు. ట్రాన్స్‌పోర్టేషన్ కూడా సులభం. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని రాజధానిని నడిబొడ్డులో పెట్టాలనే ఆలోచనను పక్కన పెట్టి, యాక్టులో ఉన్న విధంగా లక్ష ఎకరాల అటవీ, ప్రభుత్వ భూమిని తీసుకుని, పది వేల ఎకరాల్లో భవనాల నిర్మాణం చేపట్టి, రాజధానిని తీసుకురావాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR.CHAIRMAN: Chengal Rayudu garu, you have taken a lot of time.

శ్రీ బి. చంగల్రాయుడు: అధ్యక్షా, చిట్ట చివరి సారిగా ఈ దేశంలో ఉన్నటువంటి యావత్ యువత మాకు పెన్షన్ వస్తుందని ఎదురు చూస్తోంది. వాళ్లకు మీరు హామీనిచ్చిన విధంగా నిరుద్యోగ భృతినివ్వాల్సిందిగా కోరుకుంటూ, మీరు నాకీ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు. మధ్యలో కొంచెం డిస్టర్బ్ చేసినా, చివర్లో ఓపిగ్గా నా ప్రసంగాన్ని విన్న మంత్రివర్యులకు, తోటి సభ్యులకు నమస్కారాలు పెడుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN:

**<u>TIME ALLOCATED FOR THE BUDGET DISCUSSION</u>**

| | |
|---|---|
| TDP | 45 Minutes |
| INC | 90 Minutes |
| CPI | 15 Minutes |
| YSRCP | 15 Minutes |
| PDF | 45 Minutes |
| PRTU | 20 Minutes |
| Independents | 30 Minutes |
| Total: | 260 Minutes ( 4 Hours 20 Minutes) |

Now, the House is adjourned to meet again tomorrow at 10-00 a.m., Saturday, the $23^{rd}$ August, 2014.

(Then, the House adjourned at 1-26 p.m.)

* * *